# HANNA KRUPA


Christian Devotional Monthly Magazine

సంపుటి : 13 సంచిక : 11/2013


## ప్రభువగు యెహోవాయే నాకు బలము


క్రమ సంఖ్య : 155


## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| సాక్ష్యము | శ్రీమతి శారా అబ్రహాం,కాకినాడ | 4 |
| సాక్ష్యములు | ఎ.యం.జి., చిలకలూరిపేట | 6 |
| కుమారి గద్దల శాంతకుమారి | కరవది | 7 |
| గిద్యోనీయులు | శ్రీ కోట సత్యకీర్తి, నెల్లూరు | 12 |
| ఆల్బర్ట్ | లియో టాల్‌స్టాయ్ | 13 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 15 |
| విశ్వాసము... | కొడవటికంటి | 16 |
| మే నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ ,ఏలూరు | 19 |
| మతమార్పిడివాస్తవమా? | గుండాబత్తిని, విశాఖ | 20 |
| నా ఏడ్పును- ఆనంద... | యస్.తాయప్పన్ | 22 |
| యేసు ప్రేమను..... | బ్రదర్.కె.రత్నకుమార్,ఒలీవ మినిస్ట్రీస్ | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

| | |
|---|---|
| ఆన్‌లైన్ అకౌంట్ నెం. | : **10957294362** |
| బ్రాంచి నెం. | : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| ఆన్‌లైన్ అకౌంట్ నెం. | : **193310100003891** |
| బ్రాంచి నెం. | : ఆంబ్యాంక్ |
| అకౌంట్ హోల్డర్ | : కె. సామ్యేల్ రాజేంద్ర |


Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannakrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Joint Director - Pay & Accounts , Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge : K. Vani Jessi**

# జీవనమంతయు...



సృష్టికర్తయైన దేవునికి ఏమి లోటు? ఆయన నోటి మాటతో సర్వసృష్టిని కలుగజేసినవాడు. నేలమంటితో మనిషినిచేసినవాడు. ఆయన వ్రేళ్ళు మానవుని ప్రతి భాగమును సృజించాయి. ఒక మనిషికి ఎన్ని వెంట్రుకలు ఉండాలో కూడా నిశ్చయించినది ఆయనే. మనం ఊహించలేని సంఖ్య కలిగిన నక్షత్రములను నిర్మించినవాడు వాటికన్నిటికి పేరులు పెట్టినవాడు.

యోబు 28వ అధ్యాయము ప్రకారం మానవుడు నిలుచుండిన భూమి అడుగుభాగములో ఆయన ఉంచిన సర్వసంపదలు, మన ఊహకందనివి. ఇశ్రాయేలీయులు మాంసము కావాలని ఏడిస్తే వాళ్ళు తినలేనంత మాంసం కొన్ని గంటలలోనే దాదాపు ఇరవై లక్షలమంది తినగలిగిన దానికంటే మాంసము, త్రాగగలిగినంత నీరును ఓ రాతిలో నుండి మహానదిని ప్రవహింపజేసిన దేవుడు – మానవుని ఎందుకు ఇవ్వమని అడుగుతున్నాడు?

యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నాడు. ఆనాడు ఐదు రొట్టెలతో రెండు చిన్న చేపలతో వేలమందికి ఆహారం పెడితే వాళ్ళు తిని మిగిల్చినవి పన్నెండు గంపలు.

ఆయన శక్తి ఇప్పుడు లోపించిందా? మరి మనుష్యలను ఇవ్వండి అని ఎందుకు అడుగుతున్నాడు. మనిషిని భూమిమీద సిద్ధపరచకముందే అతను ఈ లోకంలో జీవించడానికి అవసరమైనవన్ని అతని కొరకు సిద్ధము చేసి అడగండి మీకు ఇవ్వబడుతుంది అని చెప్పిన తండ్రి, తన బిడ్డలను దశమభాగము, కృతజ్ఞతార్పణలు ఇంకా అలాంటివి ఎన్నో వారి వారి సంపాదనలలో నుండి ఇవ్వమని అడుగుతున్నాడు.

తన దాసులైన యాజకులను పోషించుకొని తన మందిరములో ఆహారముండేటట్లుగా అర్పణలు తెమ్మంటున్నది – ఈ చట్టాలన్ని మానవులకు దీవెనలు కలుగజేయటానికే కదా!

ఈ సృష్టి అంతా చట్టప్రకారంగాను సైంటిఫిక్‌గాను నడుపబడేటట్లుగా నిర్మించాడు. ఎన్ని వేల సంవత్సరాలు గడచినప్పటికి మానవుని మేధస్సుకు మించిన సృష్టిలో మార్పు రాలేదు. కాబట్టి సూర్యోదయము అస్తమయము ఋతువులు అన్ని నడిపింపబడుతున్నవి.

ఆ చట్టములోనే మనిషి సమృద్ధిలో ఆరోగ్యముతో జీవించాలని దేవుని చట్టము.

మార్గమధ్యలో ఎఫెసు సంఘస్తులను సముద్రపు ఒడ్డుకు పిలిపించి, తన ప్రసంగములో ముగింపు మాటగా – పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసుకొనవలయుననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను.

మనకు ఏదైనా ఎక్కడ నుండి సమకూడినప్పుడు అది మనకు ధన్యత అని మనం నమ్ముతాము. బైబిల్ గ్రంథములో అయితే అలా కాదు. నీ దగ్గర ఉన్న నీ ఆహారమును – నీ ఆహారమును నీళ్ళమీద వేయుము. చాలా దినములైన తరువాత అది నీకు కనబడును.

నీ ఆహారము – గింజలను పొలములో దున్న బడిన తర్వాత పొలంలో నీరు పెట్టిన తర్వాత గింజలు చల్లితే చాలాకాలం తర్వాత సమృద్ధిగా పంటను కోస్తావు. బీదలకు ఇచ్చినది, దేవాలయములోకి తీసుకొని వచ్చినది కూడా చాలాకాలం తర్వాత నూరంతలుగా పంటను కోస్తాము.

మనం ఎంత సమృద్ధిలోకి నివశించాలని కోరుకుంటామో అంత పెట్టుబడి పెట్టాలి. ఇతరులకు ఇచ్చుట మనకు ధన్యత అవుతుంది. ఈ విధముగా ఇవ్వటం కూడా బహు ధాతృత్వముతో కూడినదైయున్నది. సామెతలు 11:24 వెదజల్లి అభివృద్ధి చెందినవాడు కలరు.
ఔదార్యము గలవారు పుష్టినొందుదురు.

పై వచనాలను గురించి మనం మాట్లాడుకొనే దానికంటే మన సమకాలీనులు మనతో ఇప్పుడు జీవిస్తున్న వారి జీవితాలను గమనించండి. వెదజల్లి అభివృద్ధి పొందుతున్నవారిని గమనిస్తే ప్రవచనాలు మన జీవితంలో నెరవేరుతున్నట్లుగా గమనిస్తాము. ఈ విషయములలో నేను వంద పర్సెంటు జయజీవితము కలిగివున్నాను.

దేవుని వాగ్దానాలు మనతో నెరవేరాలంటే ఆ

**తరువాయి భాగం 7వ పేజీలో**

# సాక్ష్యము

శ్రీమతి శారా అబ్రాహాం, కాకినాడ

దేవుని నామానికి వందనాలు. మా బ్రదర్ శామ్యేల్ రాజేంద్ర గారికి, చదువరులకు నా వందనాలు.

విగ్రహారాధన చేసిన అన్య కుటుంబం (యాదవ కుటుంబం) మాది. ఇరవై ఆరు సంవత్సరాలుగా మేము రక్షణ పొందియున్నాము. దేవునిలో సజీవులుగ నిలబడి ఉన్నాము. దేవుని కృపచేత మహిమైశ్వర్యము చేత నేను సాక్ష్యం చెప్పుచూ ఆయనను కీర్తించుచూ దేవుని వెంబడిస్తున్నాను. శోధనలు సమస్యలు బాగా పెరిగినాయి. నేను సర్జరీ జరుగకూడదని ప్రారంభంలో ప్రార్థించాను. కానీ ఆ మహా దేవుని ఏర్పాటు గ్రహించలేకపోయాను ఆపరేషన్ సక్సెస్ కావడం మరల నేను ప్రార్ధనలకు అటెండవడం ఒక్క నెల కూడా బెడ్ పెషెంటు కాలేదు. ఇది చూసిన వారెందరో మీరీ వయసులో ఇంత బాధపడడం మరీ ఇంత త్వరలో మామూలు ఆరోగ్యం పొందడం ఆశ్చర్యం అని అన్య స్నేహితులే అభినందించారు. సజీవుడైన యేసయ్య చేసిన అద్భుతకార్యం అన్నారు.

ఇరవై సంవత్సరాలుగా షుగర్ వ్యాధి మా వారికి నార్మల్‌కి వచ్చింది. 2011లో ఇన్సులెన్ ఇంజక్షన్ (పదిసార్లు చేయించాము) 2012లో మాన్పించారు. 2011లో కడుపుపై ఇన్సులెన్ చేసుకున్నందువల్ల పుండు అయింది. రెండు నెలలు బాధపడి స్వస్థత పొందారు యేసయ్య కృపే.

మరి నాకు 2013లో చాలా ఆశ్చర్యమహాద్భుత కార్యాలు చేశారు. ప్రారంభంలోనే ఫిబ్రవరి నాల్గవతేదీన (సాయంత్రం ఆరున్నర గంటలకు) స్కూటర్‌పై వస్తుండగా మా ఊరి డైరీ ఫారం ఏరియాలో అధికారులు రోడ్‌ని మధ్యలో త్రవ్వకం చేశారు. రాళ్ళగుట్ట ఉంది. నేను రిటర్న్‌లో పరాగ్గా చీకటి వలన మర్చిపోయి స్కూటర్ రాళ్ళపైకి వెళ్ళిపోయింది. వెంటనే గ్రహించి తండ్రీ ప్రభువా! నన్ను కాపాడు అని కలవరం – కంగారు, దుఃఖంతో ప్రభుని తలంచాను. సడన్‌గా నలుగురు వ్యక్తులు. బాబూ! ఎవరైనా హెల్ప్ చెయ్యండి పడిపోతున్నాను అనే నా కేకలు (దుః ఖంతో గొంతు పెగల్లేదు. స్వరం గట్టిగా పెద్దగా రాలేదు ఆ భయానికి) విని ఒకాయన వచ్చి నన్ను కాపాడి మా ఇంటిలో నన్ను డ్రాప్ చేశారు, దేవునికి స్తోత్రం. ఒక్క దెబ్బ తగల్లేదు. ఆ చీకట్లో ఎంత కాపుదల! నిన్ను విడువను యెడబాయను అనే ఈ వాగ్ధనం నాకు నెరవేరిందని సంతోషించాను. హల్లేలూయా!

ఇదే నెల 9న రాత్రి పన్నెండు గంటల నలభై ఐదు నిమిషాలకు బాత్‌రూంకు లేచి (మోటర్ రిపేర్ అని, పెద్ద గిన్నెలు, టబ్‌లు అన్నీ నీళ్ళతో నింపిన సంగతి గుర్తు లేక) టబ్ తన్నేసి బోర్లా పడిపోయాను. షెల్ఫ్‌లోనివి పడిపోయినవి. ఆ చప్పుడుకు రెండవ గదిలో ఉన్న మా వారికి (నిద్రలో ఉన్నారు) అస్సలు వినపడదు. ఆ సందర్భంలో నా మెడకి గాని, పొట్టప్రక్కలో, ఏ కాలిలోనో ఏ టబ్ అయినా (నా బరువుకి విరిగి) గ్రుచ్చుకొని హాస్పిటల్ పాలవుదును. ఎంత పెద్ద గాయమో అగును. కాని “ఇశ్రాయేలీయుల దేవుడు కునుకడు నిద్రపోడు” అనిన ఈ వాగ్దానం నాకు నెరవేరింది. దేవునికి స్తోత్రములు. మరల ఇదే తొమ్మిది రోజుల తర్వాత (18న) ఉదయం తొమ్మిది గంటలకు టమాటా పప్పు వండాలని కుక్కర్ రెడీ చేసి పెట్టాను స్టౌవ్ పైన. ఆ రోజు డల్‌గా ఉండి బయట నుండి టిఫిన్ తెప్పించాను. వీధి గుమ్మంలోకి ఆయన, లోపలి గదిలోకి నేను చేతులు కడుక్కోవడానికి వెళ్ళాం టిఫిన్ తినాలని. అంతే పెద్ద ప్రేలుడు శబ్దం. భయంకరంగా వచ్చింది. లోపలికి ఇద్దరం వచ్చి చూసే సరికి కుక్కర్ పేలిపోయి పై డాబాకి తగిలి టాప్‌కి పప్పు టమాటా ముక్కలు అంటుకుపోయి స్టవ్ స్టాండులు ఎగిరిపోయి, విజిల్ పరుపు పైకి, కుక్కర్ మూత మంచం వెనకాలకి, పప్పు కుక్కర్, పై నుండి బోర్లాపడింది. స్టౌవ్ పైన బాగా చొట్టలు పడింది. నేలపై వున్న పప్పు నీళ్ళలో నిలబడి కంగారుగా లైటు

వేశాను. షాక్ కొట్టింది. కరెంటు స్విచ్ బోర్డుకి వేడి పప్పు నీళ్ళు గోడలోంచి వెళ్ళిపోయినవని గ్రహించి మెయిన్ ఆఫ్ చేశాము. స్టౌవ్ పెట్టే టపుడే ఏడు శిలువ గుర్తులు చేతి వ్రేలితో రాసి ప్రార్థనతో పెట్టాను. ఎందుకంటే వేరేమూత అది. ఎవరికి ఏ దెబ్బ తగల్లేదు. ఎదురింటి మూడు ఫ్యామిలీలని (అన్యులు) పిలిచి చూపించా! ఇక అంతే చాలా భయంతో ఆశ్చర్యపోయారు. మీ దేవుడే కాపాడి, అనర్థం జరగనియ్యలేదు. ఈవాళ మీ ఇల్లు ఎలా ఉండేదో అన్నారు. హల్లేలూయా! కనుపాపలా దేవుడే కాపాడినారు.

ఇంకా రెండు రోజులకు (స్టౌవ్ అణగిపోయింది కదా) మసిగుడ్డ అంటుకుంది. వెంటనే గుర్తించే చురుకు ఇచ్చి యేసయ్య కాపాడినాడు. దేవునికే మహిమ.

నాలుగు ప్రమాదాలు అపవాది చేయచూసింది. యేసయ్య ఎల్లవేళలా కాపాడు దేవుడని ఋజువు పర్చుకున్నాడు. హల్లెలూయా!

2012 జూలై 10న సర్జరీ జరిగిందని ఇది వరకు సాక్ష్యంలో తెలిపాను. భయంకర హృదయ విదారకమైన బాధతో ఏడుస్తూ సజీవురాలనైతే 20 సంఘాలలో నా అద్భుత స్వస్థత గురించి సాక్ష్యాలు చెప్పుకుంటానని దేవునికి ప్రామిస్ చేశాను. 19 సాక్ష్యాలు చెప్పి దేవుని ఘనపరుస్తూ యేసు నామమును మహిమపరిచాను. ఎందరో ఆశ్చర్యపోయారు. ఇంతవరకు సాక్ష్యాలు విన్నవారు.

యేసయ్య 26 సంవత్సరాలుగా మమ్మల్ని గొడుగు వలె మా కుటుంబాన్ని పోషిస్తూ కాపాడుతున్నారు. ఏ కీడు రాలేదు.

యేసయ్య మార్గాన్ని ఎరిగినప్పటినుండీ ఎవరి పాదాలకూ నమస్కరించలేదు. మా పాదాలకు ఎవర్ని (పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు, బర్త్‌డే వారు, ఫంక్షన్స్ వాళ్ళు) నమస్కారం పెట్టనివ్వలేదు.

ఇంకా - బాల్యం నుండే "నూపప్పు" శనివారం అనకూడదు. మనింట్లో నైనా తినకూడదు. ఎవరైనా పంచి పెట్టినా తీసుకోకూడదు. తిన్నగా చేతికి (మామూలు దినాల్లో కూడా) తీసుకోకూడదని - అలాగే పాటించేవారము. అది గుర్తుకొస్తుంటే వింతగా ఉండి నవ్వుకుంటున్నాము. మా గత పిచ్చి ఆచారానికి చాలా సిగ్గు పడుతుతున్నాము. ఇప్పుడవేమీ పాటించడంలేదు. ఇంకా చెప్పాలనుకుంటే తలపైనున్న వెంట్రుకలు కటింగ్ కూడా మంగళ, శుక్రవారాలు మావారు వెళ్ళేవారు కాదు బార్బర్ షాపుకి. అదీ ఒక సెంటిమెంటు మాకు ఆ దినాలలో ఇపుడు యేసయ్య మార్గాన్ని వచ్చాక - ఏమైందో తెల్సాండీ? మంగళ శుక్రవారాలు బార్బర్ షాప్ బంద్! మావారు వెళ్ళి వచ్చేస్తున్నారు. చేసేది లేక.

2012 ఏప్రియల్ నెలలో మా పని అమ్మాయి బాబుకి చాలా సీరియస్ అయి కాకినాడ జి.జి.హెచ్. లో మూడు వారాలు పైనే ఉంచారు. 'దేవా! నీ మహిమ తెలియని ఫ్యామిలీ వారికి దుఃఖం రాకూడదు. కీడు జరక్కుండా కాపాడు తండ్రీ!' అని ప్రార్థించి స్త్రీల కూటం వారింటివద్దే నేను సిద్ధం చేస్తానని దేవునికి ప్రామిస్ చేశాను. దేవుడు ఇతరుల గూర్చి చేసిన ప్రార్థనలు ఎప్పుడూ త్రోసివేయలేదు. ఇపుడు మా పని అమ్మాయి కుమారుని గూర్చి చేసిన ప్రార్థనలు విన్నాడు. స్వస్థతతో ఆ బాబు ఇంటికి వచ్చాడు. వారి కుటుంబాలు కూటం అంగీకరించరని ఇష్టం ఉండదండీ అంది. ఆ కూటం మా ఇంట్లోనే పెట్టించి దేవునికి కృతజ్ఞత తెలిపాను. నా వారు, ఇతరులు అని ఏమీ పక్షపాతము లేని దైవం సజీవుడైన యేసయ్య మరణాన్ని జయించి మూడవ రోజున తాను చెప్పినట్లుగా సమాధి నుండి తిరిగి లేచిన దేవుడు మన యేసయ్య.

ఎన్నో స్వస్థతలు చేయడం మాత్రమే కాదు. అద్భుతాలు చేయడమే కాదు. పరలోకానికి వెళ్ళే అర్హత యోగ్యత కేవలం మన యేసయ్య ద్వారా మాత్రమే అని ఇంకా చాలామంది గ్రహించుట లేదు. అందరికీ వందనాలు.

శ్రీమతి బందం శారా అబ్రాహాము
సెల్.నెం. 8374 045 736
కాకినాడ

# సాక్ష్యములు

**చిలకలూరిపేట క్రిస్టియన్ అసెంబ్లీ విశ్వాసుల సాక్ష్యములు** :

**పరిశుద్ధ గ్రంథ పఠన ద్వారా పాపక్షమాపణ**

నాపేరు కుమ్మరి కృపాదానం. నేను క్రైస్తవ కుటుంబంలో 1972వ సం॥లో జన్మించినాను. తండ్రిపేరు ఆదాము, తల్లి పేరు మరియమ్మ. నాకు ఇద్దరు సోదరీలు, ఒక సోదురుడు కలడు. మా కుటుంబంలోని వారందరు దేవునియందు విశ్వసించినారు. లోకాచారములకు వేరుగా పెంచుతుండేవారు. వారితో కలసి ప్రతిదినం మందిరానికి తీసుకొని వెళ్ళేవారు. మందిరమును శుభ్రపరచుట, మైకు పెట్టు పనులు అన్నీ నేను సిద్ధం చేసేవాడిని. ప్రతిదినం బైబిల్ చదవడం, ప్రార్థన చేయడం ద్వారా నేను ఒక క్రైస్తవుడవు అని తలంచేవాడిని. ఇతరులను దేవుని సన్నిధికి రండని కూడా చెప్పుచూ నామకార్థ క్రైస్తవుడనుగా జీవించేవాడిని. ఒకరోజు బైబిల్ పఠించుచుండగా దేవుడు గలతీ 2:14,15,16 వచనాల ద్వారా నాతో మాట్లాడాడు. అంతకుముందు అలవాటుగా బైబిల్ చదువుచూ, ప్రార్థన చేయుచూ, సహవాసమునకై పోవుచూ క్రైస్తవ కుటుంబములో పుట్టాను కాబట్టి నేనూ క్రైస్తవుడను అని భావించి రక్షణ పొందవలసిన పనిలేదని తలంచేవాడను. ఒకరోజు అనగా 1988 సం॥లో మా తండ్రిగారు మరియొక సహోదరుడు, ఇద్దరు యవ్వనస్తులను మందిరమునకు తీసుకొని వచ్చి దేవుని వాక్యమును బోధించగా వారు రక్షింపబడిరి. అదే సమయములో, అదే స్థలములో తీసుకొని వచ్చి దేవుని వాక్యమును బోధించగా వారు రక్షింపబడిరి. అదే సమయములో, అదే స్థలములో వారితో పాటు నేను కూడా కూర్చొని యుండగా మా తండ్రిగారు నాతో మాట్లాడారు. నీవు ఎంతకాలం దేవుని పనిచేసినా రక్షణ లేకుండా నీ పాపాలు ఒప్పుకోకుండా ఉంటే నీవు పాపివి, చనిపోతే నిత్య నరకాగ్నికి వెళతావు. నీ పాపముల కొరకు యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి ఆ కలువరి సిలువలో మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ దినమున లేచినాడు. ఆయన రక్తము నీ పాపము నుండి నిన్ను కడిగి పవిత్రపరచును. నీవు నమ్మినట్లయితే నీవు రక్షింపబడుదువు అని నాతో మాట్లాడినప్పుడు నిజముగా నేను పాపినని గ్రహించాను. దేవుని ఉచిత కృపను పొంది దేవుని కుమారునిగా మార్చబడ్డాను. శరీర రీతిగా కన్న నా తండ్రి ద్వారానే యేసు క్రీస్తులోనికి కూడా జన్మించాను. అందునుబట్టి ఎంతో సంతోషించుచున్నాను. నేను రక్షణ పొందినప్పుడు నా వయస్సు పదహారు సంవత్సరాలు. నిండు యవ్వనస్తుడనై ఉంటుండగా దేవుని బిడ్డగా పిలువబడినాను. శరీరాన్ని జయించుటకు ఎంతో కష్టపడుతూ ఉండేవాడ్ని. లోకములోని పాపము అంటకుండా దేవుడు ఎన్నో శ్రమలలో నుండి నన్ను కాపాడుచూ తన కృపను నా పట్ల చూపించాడు.

తరువాత కొంతకాలానికి 1992వ సంవత్సరం ఏప్రియల్ 11వ తారీఖున బాప్తీస్మము పొందాను. అప్పటి నుండి ఎలాంటి శ్రమవచ్చినా దేవుని సన్నిధిలో, విశ్వాసములో ప్రార్థిస్తూ ఉన్నాను. దేవుడు నా ప్రతి ప్రార్థనా అవసరతను తీర్చి నన్ను బలపరచుచుండగా మా గ్రామము నుండి అనగా మా సంఘము నుండి ప్రక్క సంఘములో సహాయంగా పెద్దలు పంపేవారు. అన్ని స్థలములలో యేసు దేవుడని ఆయన సాక్షిగా నిలిచాను. నేను బి.ఎ. బి.ఇడి. చదివాను. 1998వ సం॥లో బి.ఇడి. పూర్తిచేశాను. 1999వ సం॥ నుండి ఎ.యం.జి.లో ఒక ఉపాధ్యాయునిగా పనిచేయడం ప్రారంభించాను. 2000వ సం॥లో నాకు వివాహమైనది. నా భార్య పేరు టీనా సలూజా. తరువాత ఒక సం॥నకు నాకు ఒక కుమార్తెను కూడా దేవుడు ఇచ్చాడు.. ఆ కుమార్తెకు నిస్సి దివ్య వేధ అనే పేరు పెట్టినాను. ప్రస్తుతం నేను క్రిస్టియన్ అసెంబ్లీ చిలకలూరిపేట చర్చిలో దేవుని పరిచర్యలో పాలుపొందు చున్నాను. సమయ మున్నప్పుడు దేవుని సువార్త బోధించుటకు ఇతర గ్రామములకు వెళ్ళి 2003వ సం॥లో భారంతో దేవునిని గూర్చి సాక్ష్యమివ్వగా ఏడుగురు ప్రభువునందు రక్షింపబడిరి. నాకు చాలా సంతోషమేసింది. భవిష్యత్తులో దేవుని పనిచేయాలని ఆత్మల రక్షణ భారంతో దేవునికి సాక్షిగా నిలవాలని పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడుచున్నాను. నా

కొరకు, నా కుటుంబము కొరకు మీ అందరి ప్రార్ధనలో జ్ఞాపకము చేసుకోవాలని ప్రార్థించుచూ ఈ కొద్ది సాక్ష్యమును ముగించుచున్నాను.

**కె. కృపాదానం, గుండయ్యగారి తోట**

**విగ్రహారాధనను విడిచి ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుచున్నాను.**

**"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" రోమా 6:23.**

**నాపేరు శ్రీదేవి.** వయస్సు 27 సంవత్సరములు. నేను సూర్యబలిజ కులానికి చెందినదానను. మాది చిలకలూరిపేట గ్రామం. నా తల్లిదండ్రులు బహుగా విగ్రహారాధికులు. నేను కూడా వారినే అనుసరించేదానను. సాయిబాబాని ఎక్కువగా ఆరాధించేదానను. ఉపవాసములతో పూజించేదానను. నా భర్త కూడా విగ్రహారాధికుడు. మూడుసార్లు అయ్యప్ప మాల వేసుకున్నారు. నేను అందులో సహకరించేదానను. నేను కూడా పూజించేదానను. ఇట్లుండగా నా తల్లిదండ్రులు యేసుప్రభువును నిజమైన దేవుడని నమ్మికొని విగ్రహారాధన మానివేసి ప్రభువుని ఆరాధించుచున్నారు. వారి ద్వారా నేను కూడా ప్రభువుని తెలుసుకున్నాను. 1998లో క్రిస్టియన్ అసెంబ్లీ సహోదరులు మా మధ్యకు వచ్చి యేసుక్రీస్తు ప్రభువును గూర్చి అనేకమైన మాకు తెలియని సంగతులు వివరంగా చెప్పారు. ఒకరోజు పరిశుద్ధ గ్రంథములో నుండి రోమా 3:23 "ఏ భేదమునూ లేదు, అందరులు పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" అనే వాక్యము చెప్పుచుండగా నేను పాపినని గ్రహించాను. జన్మపాపము, కర్మపాపము నాలో ఉందని తెలుసుకున్నాను. యేసు కార్చిన రక్తము ద్వారా నా పాపములు క్షమింపబడుతాయని నమ్మాను. నేను సంపూర్ణంగా ప్రభువుని నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. యేసుక్రీస్తు ద్వారా నా హృదయం మార్చబడి నేను మారుమనస్సు పొందాను. విగ్రహాలు బయట పారవేశాను. 2000 సంవత్సరము నవంబర్ 22వ తేదీన బాప్తీస్మం పొంది స్థానిక చిలకలూరిపేట క్రిస్టియన్ అసెంబ్లీ సంఘ సహవాసంలో కొనసాగుచున్నాను.

దేవుని సన్నిధానములో ఉన్న ఆనందం నేను ఎక్కడా పొందలేదు. యేసుని నమ్ముకొన్న తరువాత నాకు సంతోషం, సమాధానము, శాంతి దొరికింది. అంతకు ముందు నాకు నిరీక్షణ లేదు. నేను చనిపోయినా పరలోకములో ఉంటాను అనే నిరీక్షణ నాలో కలిగింది. నేను ప్రభువుని నమ్మినందుకు బంధువులందరు వ్యతిరేకించారు. బొట్టుపెట్టుకోలేదని హేళనగా మాట్లాడారు. ఎంతో వ్యతిరేకత ఎదుర్కొన్నాను. ఇప్పుడు నేను ప్రభువుకు సాక్షిగా ఉండాలని ఆశిస్తున్నాను. నా సాక్ష్యం చెప్పుట ద్వారా నా భర్తగారు మారారు. నా ఆడపడుచు కూడా ప్రభువుని నమ్ముకోవడానికి సిద్ధపడుచున్నది. ఇంతగొప్ప దేవుని గూర్చి ఇంకా అనేకమందికి చెప్పాలని కోరిక ఉంది. నా జీవిత కాలమంతా ఆయనకు సాక్షిగా ఉండాలని కోరుకుంటున్నాను. నా కోసం, నా కుటుంబం కోసం ప్రార్థించా లని ఆశించు చున్నాను. అడ్రస్ – డి.శ్రీదేవి, సుబ్బయ్యతోట, ఆర్.వి.ఎస్. గ్రౌండ్స్ వెనుక, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

**3వ పేజి తరువాయిభాగం**

నెరవేర్పు కొరకైన చట్టాలను తప్పక పాటించాలి. చట్టాలు అంటే భక్తి విశ్వాసము ప్రార్ధన బైబిలు చదవటం మొదలగునవి కాదు కాని ఒక మనిషి మరొక మనిషి ఎడల దాతృత్వము, ప్రేమ కలిగివుండి – దానధర్మాలు, దేవుని కానుకలు ఇచ్చినప్పుడు దాని ఫలితము అతని భక్తి, విశ్వాసము, పరిశుద్ధ జీవితము, కులము, మతము, సెక్సు, చదువు, మధ్యలో ప్రవేశించవు.

కానుకను ఇచ్చేటప్పుడు నేను మొఖమాటపడే విధంగా చాలామంది ప్రవర్తిస్తారు. అంటే మాటిమాటికి వారి సామర్ధ్యమునకు మించిన రీతిలో నన్ను దైవజనునిగా ఎంచి ఇస్తుంటారు. నేను వాటిని ఆశించి వారి దగ్గరకు పోలేదు కాని ఇచ్చే అలవాటు వలన ఇస్తారు. తరువాత వారి అభివృద్ధిని నేను స్పష్టంగా చూసి ప్రభువును మహిమపరిచాను.

దేవుడు నమ్మదగినవాడు.

# సహోదరి-కుమారి గద్దల శాంతకుమారి

కరవది

**నెలరోజుల క్రితం** ఉదయం పది గంటలకు నా ఆఫీసులో వ్రాసుకుంటున్నాను. నా వెనుక కిటికీ దగ్గర ఒకామె హాస్టల్లోని ఇద్దరు పిల్లలతో మాట్లాడుతుంది. 'అమ్మా అటు ప్రక్కకు వెళ్ళి మాట్లాడుకోండి' అన్నాను. అందుకామె 'నేను కూడా ప్రభువును నమ్ముకొనినదాననే, సార్!' అన్నది. 'అలా అయితే లోనికి రా!' అన్నాను. ఆమె లోపలికి వచ్చి, 'నా పేరు రమణమ్మ. మాది ఇక్కడికి మూడు మైళ్ళ దూరం లోని దశరాజుపల్లి, కమ్మవారిమి' అన్నది. 'యేసు ప్రభువును నమ్ముకొని ఎంతకాలమైంది?' అన్నాను. 'దాదాపు పది సంవత్సరాలు అయింది. బాప్తీస్మం కూడ తీసుకున్నాను' అంది. 'నువ్వెలా ప్రభువును తెలుసుకున్నావు?' అన్నాను.

"పది సంవత్సరాల క్రితం నా కుమార్తె యొక్క కుమారుడు సంవత్సరం నిండని బాబుకి విరేచనాలు అవుతుంటే కరవది హాస్పిటల్లో చేర్చాము. మూడు రోజులైన తర్వాత బిడ్డ బ్రతకడు, తీసుకొని వెళ్ళమన్నారు. మా ఇంటిల్లిపాది ఏడుస్తుంటే – అక్కడే ఉన్న ఓ యానాది స్త్రీ 'అమ్మా! ఏడవకండి, యేసయ్యకు ప్రార్థన చేద్దాము, బిడ్డ బ్రతుకుతుంది' అని ఆ బిడ్డను భుజాన వేసుకొని కాలనీలోని ఆమె చిన్న ప్రార్థనా మందిరంలోకి తీసుకెళ్ళి చాపమీద బిడ్డను పెట్టి ప్రార్థించటం మొదలుపెట్టింది.

మేము ఏమి చెయ్యలేక మౌనంగా నిలుచున్నాము. ఒక రోజు గడిచిపోయింది. బిడ్డ ఊపిరి పీల్చుకోవడం లేదు. అయినా శవం గట్టిపడలేదు. రెండు మూడురోజులు గడిచాయి. మేము ఇంటికి వెళ్ళి వస్తూనే ఉన్నాము. ఆమె పనిపాటలు చేసుకుంటూనే బిడ్డకొరకు ఎప్పుడంటే అప్పుడు ప్రార్థన చేస్తుంది. వారం రోజుల తర్వాత బిడ్డ చెయ్యి కదిలింది. బిడ్డ బ్రతికాడు. అప్పుడు మేము యేసయ్యను నమ్ముకున్నాము" అన్నది.

'మీ బిడ్డ కొరకు ప్రార్థన చేసిన ఆమె ఇప్పుడు ఎక్కడ ఉన్నది?' అన్నాను. కరవది (ఒంగోలుకు ఆరు మైళ్ళు)లో చిన్న ప్రార్థనామందిరములో ఉంటుంది. ఆమె పేరు రుక్మిణమ్మ. అయితే అందరూ బైబిల్ మిషన్ అన్నామణి అంటారు' అని చెప్పింది.

నేను కరవది గ్రామానికి వెళ్ళి జంగా రాజు అనే హన్నాకృప పాఠకుని తీసుకొని అన్నామణి ఇంటికి వెళ్ళాను. ఆమె చిన్న మందిరములో కూర్చుని ఉంది. హన్నాకృప పత్రిక సంగతి చెప్పి ఆమె సాక్ష్యము అడిగితే ఆమె అంతగా సంతోషించలేదు. ఎందుకంటే – 'తెల్లవాళ్ళకి (అమెరికా) సంబంధమా?' అని అడిగింది. 'కాదు, ఎవరికి సంబంధం లేదు. నాకు, యేసు ప్రభువుకే సంబంధము' అని చెప్పాను.

"20 సంవత్సరాల క్రితం నా పేరు రుక్మిణమ్మ. నా భర్త నంబూరి చెంచయ్య. నాకు చదువులేదు. నా భర్త కూలిపనికి వెళ్తాడు. నేను రాధాకృష్ణ మూర్తి డాక్టరుగారి ఆస్పత్రిలో పనిచేస్తుండేదానను. నాకు ఒక అబ్బాయి, అమ్మాయి పుట్టిన తర్వాత రక్తస్రావ రోగము వచ్చింది. రెండు సంవత్సరాలు ఎన్ని మందులువాడినా తగ్గలేదు. శరీరములోని రక్తమంతా పోయి మరణపడక మీదకు చేరాను. నా ఇంటివారు నన్ను మా ఇంటి ముందున్న చెట్టు క్రింద పండేశారు.

శరీరము మీద ఏ వస్త్రము లేకుండా ఓ దుప్పటి కప్పి ఉంచేవారు. అన్నం మీద అసహ్యం వేసేది. అందువల్ల సపోటా కాయంత మట్టి తినేదానను. నాకు ఇక స్వస్థత లేదు కనుక నా విషయం ఎవరూ పట్టించుకునేవారు కాదు. అలా మట్టి తింటూ, మజ్జిగ త్రాగుతూ ఒక సంవత్సరమంతా గడిపాను. నాకు మరణాపేక్ష అధికమైంది. రోజూ మరణము కొరకు ఎదురు చూచేదానను. ఎలా మరణించాలో తెలియదు. లేచి నడవటానికి శక్తిలేదు. నా కళ్ళు తెరవలేని స్థితి వచ్చింది. అలా మంచంలో పడివున్నాను.

ఒకరోజు ఉదయం నా మంచం సమీపంలో ఒక దేవదూత నిలబడి ఉండటం కళ్ళు మూసుకొనే చూస్తున్నాను. 'ఎవరు నువ్వు?' అని అడిగాను. నేను కళ్ళు తెరువక పోయినా మనఃస్థితి బాగానే ఉంది. ఆ దూత జవాబు చెప్పలేదు. అలా మూడుసార్లు అడిగాను. ఆ దూత ఏమీ బదులు చెప్పకుండా పైకి వెళ్ళిపోయింది.

మా ఇంటి నిండా హిందూ దేవుళ్ళ బొమ్మలు ఉన్నాయి. ఈ దేవుళ్ళు కాకుండా ఇంకా చాలామంది ముక్కోటి దేవతలు ఉన్నారని విన్నాను. ఎన్నో మతాలు ఉన్నాయి. ప్రతి మతంలోను దేవుడు ఉన్నాడు. అయితే ఈ దూత ఎవరో నాకు తెలియదు. నన్ను ఎవరు రక్షిస్తే వాళ్ళను జీవితాంతం పూజిస్తాను అని మనసులో మ్రొక్కుకోవడం ప్రారంభించాను. మరలా ఆ దూత రాలేదు. నాకు కోపం వచ్చి ఈసారి ఆ దూత కాదు – ఎవరువచ్చినా గొడ్డలి తీసుకొని నరుకుతాను అని మనసులో అనుకొనే దానను.

ఒకరోజు ఒక చెక్క నా వైపుగా వస్తుంది. ఆ చెక్క ఇంకా దగ్గరగా వచ్చినప్పుడు అది సిలువగా మారింది. ఇంకా దగ్గరగా వచ్చినప్పుడు ఆ సిలువ మీద ఓ మానవ మూర్తి బిగించబడి ఉండటం చూశాను. ఆయనను కొందరు కొరడాలతో కొడుతున్నారు. ఆయన శరీరమంతా నెత్తురు అలుముకొని ఉంది. 'అయ్యలారా! ఆయనను కొట్టవద్దు, ఆయన చచ్చిపోతాడు' అని ఏడ్చాను. ఆయన ఎవరో నాకు తెలియదు. ఆయన మీద నుండి రక్తంచింది ఒక చుక్క నా నొసటి మీద పడింది. అంతే నా శరీరంలో ఏదో మార్పు ప్రారంభమైంది. నాలో నుండి ఏడ్పు రావటం ప్రారంభమైంది. కళ్ళు తెరవకుండా ఏడుస్తూనే ఉన్నాను.

చుట్టుప్రక్కల వాళ్ళు వచ్చి నేను మరణిస్తున్నానని అన్నారు. రాధాకృష్ణమూర్తి డాక్టరు వచ్చి ఓ ఇంజక్షన్ ఇచ్చి నేను చనిపోతానని చెప్పి వెళ్ళాడు. అప్పుడు నన్ను మంచంతోపాటే రోడ్డుమీద పెట్టారు. తెల్లవారేదాకా ఏడుస్తూనే ఉన్నాను. ఉదయం ఏడ్పు ఆగిన తర్వాత నాలో కొంచెం శక్తి వచ్చింది. నన్ను కూర్చోబెట్టమన్నాను. కళ్ళు తెరిచాను. మా ఇంటికి వందగజాల దూరంలో గద్దల శాంతకుమారి, వారి అక్క చెల్లెండ్రు ఉన్నారు. వారికి కబురు చేసాను. వారిలో ఒకరు వారి ఇంటి వద్దనుండే యేసుపాటలు పాడుకుంటూ, మరొకరు వాయిద్యాలు వాయిస్తూ వచ్చి నా మంచము దగ్గర ప్రార్థన చేసి, నేను చనిపోనని మంచం ఇంట్లోకి పట్టించారు. వారు ఏదో భాషలో ప్రార్థించారు. నాకు కూడా అదే భాష నోటిలో నుండి వస్తుంది. అది ఎవరికీ అర్థంకాదు. కాని నాకు అర్థం అవుతుంది.

శాంతకుమారి వాళ్ళ అమ్మ మాణిక్యమ్మగారు బహుదీనురాలు. మా అమ్మ నాకు ఒళ్ళు కడిగి చీరకట్టిన తర్వాత మాణిక్యమ్మగారు భోజనం తెచ్చారు. అన్నం చూసి 'అదేమిటి?' అన్నాను. 'అన్నం, తిన్నమ్మా!' అని మూడు ముద్దలు పెట్టారు. అప్పటికి నేను అన్నం తిని పద్దెనిమిది నెలలు అయింది. నేను పూర్తిగా స్వస్థత పొందేవరకు గద్దల కోటయ్య మాస్టరు గారి భార్య, శాంతకుమారి తల్లిగారైన మాణిక్యమ్మ గారు నన్ను తల్లిలా ఆదరించారు.

తర్వాత కరవదిలోని బైబిలు మిషన్ పాస్టరుగారైన జాకబ్‌గారి మందిరములో మూడు సంవత్సరాలు ఉన్న తర్వాత అనేక గ్రామాలు సంచారము చేశాను. అనేక సంఘాలు స్థాపించి, సువార్తికులను ఏర్పరచి నేను మాత్రం ఈ చిన్నమందిరములో ప్రభువుతో సహవాసంలో ఉన్నాను.

నా కుమారుడు రమేష్ ఈ సంఘమునకు కాపరిగా ఉన్నాడు. ఎంత సేవచేసినా ఈ మందిరములో ఉండి ప్రభువుతో గడిపిన నెమ్మదిని నేను మరెక్కడా పొందలేను" అని ఆమె సాక్ష్యము ముగించింది.

2010 జనవరి నెల పత్రికలో "నా నుదుట ఓ రక్తపు బొట్టు పడింది" అనిన సాక్షము చదివి – నెల్లూరు నుండి శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు దానంగారు నాకు ఫోను చేసి – జనవరి నెల పత్రికలో "నా నుదుట ఓ రక్తపు బొట్టు పడింది" అనిన సాక్షము ఇచ్చిన అన్నామణి గారి ఫోన్ నెంబరు కాని, అడ్రసు కాని నాకు పంపిస్తారా! అని అడిగారు. అన్నామణి గారి సాక్షము 2005లో మొదటిసారి ప్రచురించాము. ఇప్పుడు దైవ ప్రేరణ వల్ల మరలా ప్రచురించాము. అంటే ఇప్పటికి అయిదు సంవత్సరాల క్రితం ఒంగోలుకు ఆరు మైళ్ళ దూరంలో కరవది గ్రామంలో నివశిస్తున్న అన్నామణి గారిని చూసాను. మరలా ఆమెను నేను చూడలేదు. కనుక నేను కరవది వెళ్ళిరావలసినదే రేపు వెళ్తాను అని ఫోనులో మెర్సిగారికి చెప్పాను.

పనుల భారము వలన మరునాడు రెండు రోజులు గడచిపోయాయి. మరలా మెర్సీగారు ఫోను చేసారు. ఇక కరవది తప్పకుండా వెళ్ళాలి అనుకున్నాను. కరువది

పాసింజరు రైలుకు వెళ్ళితే మరలా పాసింజరు రైలులోనే ఒంగోలు రావాలి. కాని రైళ్ళు వెంట వెంటనే ఉండవు బస్సులో రావాలంటే చాల దూరం నడవాలి. ఎలాగయినా! ఒకపూట పని – కాని కరవది వెళ్ళాలి.

1950 దశకములో గద్దల కోటయ్య మాష్టారు ఆయన భార్య మాణిక్యమ్మగారు దైవ భక్తిగల ఏడుగురు ఆడపిల్లల కుటుంబము, పై సాక్షములో మాణిక్యమ్మ గారి మంచితనము ఇతరుల యెడల దైవప్రేమను గురించి విన్నాము. ఆ ఏడుగురు ఆడపిల్లలలో శాంతకుమారి ఆరవ సంతానము. చిన్నతము నుండి ప్రభువు సేవకు సమర్పించుకొని వివాహము చేసుకొనకుండా! టీచరుగానే రిటైరై ఇప్పుడు పూర్తికాలము ప్రభువు సేవలో సంఘమును కట్టి నడిపిస్తున్నారు. ఒంగోలు రైల్లో ఓ గంట కూర్చున్న తర్వాత ఆ బండి కదలి కరవది వైపుకు సాగి 8 నిమిషాలలో కరవదిలో నన్ను వదలింది. మధ్యాహ్నం 3 గంటలు ఎండ విపరీతముగా ఉంది. రైలు పట్టాలు దాటి క్రైస్తవ పాలెం వైపుగా నడచాను. శాంత కుమారిగారు ఇంట్లోనే ఉన్నారు. నేను వచ్చిన పని చెప్పాను – అయితే “అన్నామణి” గారు 2 సంవత్సరముల క్రితం ప్రభువు సన్నిధి చేరారని చెప్పారు.

ఇంత దూరం వచ్చింది – నెల్లూరులో మెర్సి ఇశ్రాయేలు దానంగారి కోరిక మేరకు అయినందున మెర్సిగారికి ఈ సంగతి ఫోనులో చెప్పాను. శాంత కుమారిని 8 సంవత్సరాల బాలికగా నేనెరుగుదును – ఇప్పుడు ప్రభువు సేవ కొరకు జీవితమును సమర్పించుకొనిన సేవకురాలిగా చూడటం ప్రభువు ఏర్పాటు – ఆయన ప్రణాళిక – చాల సేపు సేవకార్య క్రమములను గురించి మాట్లాడుకొనిన తర్వాత వారి ఆతిద్యము తీసికొని ప్రార్ధన చేసి తర్వాత శాంత కుమారిగారు ఇప్పుడు మీరు కారులో ఒంగోలు వెళ్ళవచ్చును అన్నారు. ఎలా అని నేను రోడ్డు వైపు చూసాను.

తెల్లని “టోయోటా” కారు ఇంటి ముందుకు వచ్చి ఆగింది. శాంత కుమారిగారు డ్రైవర్‌తో నన్ను ఒంగోలు తీసికొని వెళ్ళమన్నారు. శాంతకుమారిగారి అన్న కుమారుడు తన బంధువుల వద్ద పని ఉండి కరవది వచ్చాడు.

నేను కారు దగ్గరకు వచ్చినప్పుడు అది చాల పెద్ద కారు ఎ.సి. ఆన్ చేసి ఉన్నది. డ్రైవర్‌గారు చాల మర్యాదగా లోనికి ఆహ్వానించాడు. అదే సమయములో పెద్దసుడిగాలి విపరితముగా లేచింది. బయట ఉన్నా ఒక వేళ నేను బస్ కొరకు నడచివేళ్తున్న – ఆ దుమ్ములో మునిగి పోయి ఉండేవాడిని ఆయన సేవార్ధమై రకరకాల ఊర్లల్లో ఒంటరిగా తిరుగుతుంటే ప్రభువు కృప నన్నావరించి ఏ విధంగా నన్ను కాపాడుతున్నాడో నేను అనుభవించాను.

కారు ఒంగోలు వైపుగా దూసుకొని వెళ్తుంటే బయట భయంకరమైన వాతావరణమును ఎ.సి.లో కూర్చుని గమనించాను. నా కొరకు కారు సిద్ధముచేసిన నా ప్రభువుకు నేనేమి చేస్తే – ఎన్ని చేస్తే ఆ ఋణం తీర్చుకోగలను. ఆయన మీద ఆధారపడి జీవించే వ్యక్తి ఎంత బలహీనుడైనా, బలవంతుడైన సృష్టికర్త రెక్కల క్రింద ఎంత సురక్షితముగా జీవించగలడో తెలుసుకున్నాను.

ఆ మరునాడు నా ఆఫీసు నుండి ఉదయం పదిగంటలకు శాంతకుమారికి ఫోన్ చేశాను. దాదాపు అరగంట సేపు నా ప్రశ్నలకు – అంటే ఆమె వివాహము ఎందుకు చేసుకోలేదు సేవకు ఎలా సమర్పించుకున్నారో చెప్పారు. ఆమె చెల్లెలు బేబిస్టార్ కూడా టీచర్‌గా పనిచేస్తూనే సేవ చేస్తూ వివాహము చేసుకోలేదని చెప్పింది.

మీ సాక్ష్యమును హన్నాకృప పత్రికకు ఇస్తారా? అని అడిగితే ఇస్తాను అని చెప్పారు. తర్వాత రెండుసార్లు కరవది వెళ్ళడానికి ప్రయత్నించి విఫలుడైనాను. కాని శాంతి – ఫోనులో మాట్లాడుతుండేది.

1959లో గద్దల కోటయ్య మాస్టారు వారి ధర్మసతి మాణిక్యమ్మ వారి సంతానమైన మొదటి నలుగురు ఆడపిల్లలతో మా కుటుంబముతో ఉండిన అనుబంధము మరలా అనుభవములోనికి వచ్చినట్లయింది. కోటయ్య మాస్టారు దంపతులు మా యెడల చూపించిన ప్రేమ, ఆదరణ గొప్పది.

నేను అప్పుడు శర్మ కాలేజిలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం చదువుతున్నాను. కాలేజి చాలా దూరము నడచిపోయి – ఉదయం తొమ్మిది గంటలకు

ఇంటి వద్దనుండి బయలుదేరాలి. ఉదయం టిఫిన్ అంటే ఏమిటో తెలియని రోజులు. ప్రతిరోజు ఉదయం మాలతి, సత్య వారు వండుకొనిన భోజనము నాకు పెట్టి కాలేజికి పంపించేవారు. సెలవుల్లో నేను నా తమ్ముడు కరవది వెళ్ళి వారి ఇంట్లో ఉంది. గుండ్లకమ్మ నది ప్రక్కన ఆహ్లాదముగా కాలం గడిపేవారము.

కుటుంబ ప్రార్ధనలో వారు పాటలు పాడేటప్పుడు వినసొంపుగా మాధుర్యముగా ఉండేది. ముఖ్యముగా రెండవ కుమార్తె అయిన 'మాలతి' స్వరమాధుర్యము – నక్షత్రముల సంఖ్యను ఆయనే నియమించును, వాటికన్నియు పేరులు పెట్టుచున్నవాడని అనిన వచనము మాలతి స్వరముల నుండి వచ్చినందున ఇప్పటికి యాభై సంవత్సరములు గతించినా నిన్న విన్నట్లుగా ఉన్నది.

ఇప్పుడు అందరూ చదువులు ముగించి పెండిండ్లు అయి ఉద్యోగాలు చేసి రిటైర్మెంటు అయిపోయి వివిధ ప్రదేశాలలో నివసిస్తూ ఉండి కోటయ్య మాణిక్యమ్మ గారలు ప్రభువునందు నిద్రించినను ఇప్పుడు కరవదిలో 2010వీవ సంవత్సరము 'శాంత' అప్పుడు పది సంవత్సరాల లోపు చిన్నపిల్ల – ఇప్పుడు టీచరు వృత్తిలో రిటైరై మరి ముఖ్యముగా దేవుని సేవలో కుమారిగా తాను పుట్టి పెరిగిన గ్రామములోనే సేవ చెయ్యడం ఎంత గొప్ప భాగ్యము ఎటువంటి ధన్యత?

అసలు శాంతకుమారి ఎందుకు వివాహము చేసుకోలేదు. వివాహము చేసుకోకుండా జీవితము ప్రభువు సేవలో సమర్పించుకోవడానికి కారణాలు ఏమిటి? ఆమె తన సాక్ష్యము హన్నాకృపకు ఇస్తానని చెప్పింది. కాని పనుల ఒత్తిడిలో నేను 'కరవది' వెళ్ళలేకపోయాను.

2011 ఆగష్టునెల 17వ తారీఖున హన్నాకృప 12వ వార్షికోత్సవము ఒంగోలులోని క్లొపేటలోని కృపాదానము వీధిలో ఉదయం పదిగంటలకు ప్రారంభమైనది. మధ్యాహ్నం ఒంటిగంటకు లంచ్ సమయములో నేను భోజనము చేస్తున్న వారికి పలకరిస్తూ వచ్చి తనకుతోడుగా తెచ్చుకున్న మరో సహోదరితో కలసి భోజనము చేస్తున్న శాంతకుమారిని చూసి ఆశ్చర్యపోయాను. నేను వారిని ఈ వార్షికోత్సవమునకు ఆహ్వానించానే కాని ఆమె వచ్చినపుడు గమనించలేదు. నాకు ఎనలేని సంతోషము కలిగింది. మరలా కోటయ్య మాస్టారు మాణిక్యమ్మగారు ఈ సభలో ఉన్నంత సంతోషపడి పోయాను. సభ ముగిసిన తర్వాత శాంత వెళుతూ నా చేతిలో వెయ్యిరూపాయలు కానుక పెట్టింది.

2012 గురువారం ఉదయం 7 గంటలకు 9989285838 నెంబరుకు ఫోన్ చేశాను. సెల్ మ్రోగుతుంది. కాని ఎవరు తీయలేదు. ఆ రోజంతటిలో రెండుమూడుసార్లు ప్రయత్నించాను. ప్రయోజనము లేదు. ఆ రోజు శాంతకుమారి జన్మదినము. ఆ మరునాడు శుక్రవారము జనవరి 20న నా భార్య తల్లి అనంతశెట్టి ఆదెమ్మగారు ప్రభువునందు నిద్రించారు. ఆమె అన్య జనాంగములోనుండి ప్రభువు కొరకు గొప్పసేవ చేసి అన్యులైన తన బంధువులను రక్తసంభంధులందరిని ప్రభువు నందు రక్షణలోకి నడిపించారు. 2012–1–22 శనివారం మా తల్లిగారైన హన్నమ్మవారి ముప్పయి సంవత్సరముల క్రితం ప్రభువునందు చేరిన రోజు. అలా రోజులు వారాలుగా నెలలుగా దొర్లిపోయాయి. ఈ మధ్యకాలంలో శాంత కుమారిని జ్ఞాపకము చేసుకొని కరవదికి రెండు ఉత్తరాలు వ్రాశాను. కాని జవాబు రాలేదు.

హన్నాకృప మాసపత్రికను మాత్రం ప్రతినెలా పంపిస్తూనే ఉన్నాను. ఇప్పుడు కరవదిలో నాకు తెలిసిన వారు శాంతకుమారిగారు మాత్రమే అదీ కూడా దైవ ప్రేరితమై నెల్లూరు నుండి శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు గారి పనిమీద కరవది వెళ్ళినందున కలిగిన భాగ్యమే.

2012 జనవరి 19న తారీకు ఆ రోజు శాంత కుమారి జన్మదినము. కరవదికి ఫోన్ చేశాను. ఎవరో ఫోన్ చేశాను. శాంతకుమారిగారు పరమపదించారు అని చెప్పి ఫోన్ పెట్టినారు. మరలా ఎవరు ఫోన్ తియ్యలేదు. ఓ గంట తర్వాత పోస్టులో జ్ఞాపకార్ధ స్తుతి కూడికి మా అక్కగారైన కుమారి గద్దల శాంతకుమారిగారి ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక 22-1-2013 మంగళవారం ఉదయం తొమ్మిదిగన్నర

**తరువాయి భాగం 28వ పేజిలో**

**వార్తాపత్రికలు అమ్మేవానిద్వారా రక్షణ :**

రామకుమార్ అనే వాడు నిమ్నజాతికి సంబంధించినవాడై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో కొనుగోలు డిపార్టుమెంటులో పనిచేయుచున్నాడు. నిష్ఠాగరిష్ఠులైన హిందూమత కుటుంబములో జన్మించినవాడైనందున విగ్రహారాధన,పురాణాల పరిచయములతో ఎక్కువ భాగం కాలము గడిపినప్పటికి చిన్నతనము నుండి జాతక కథలలోను పురాణాలలోను ఉన్న దేవునికాక యదార్థ జీవితంలో సంధించగల దేవునికై యోచించేవాడు. యవ్వన కాలము వచ్చేటప్పటికి భారత దేశములోని ముప్పయి మూడు కోట్లమంది దేవతలను స్మరిస్తూ ఉండేవాడు. తనకు తెలిసిన పుణ్యక్షేత్రాలన్నిటిని దర్శిస్తూ ఉండేవాడు. అయితే ఏ పుణ్యక్షేత్రముకాని, ఏ దేవాలయముకాని తన జీవితంలో తనుకోరిన ప్రశాంతతను ఇవ్వలేదు. తనకు అంతా శూన్యమనిపించిన రోజులు తను పనిచేసే చోటున ఉండే కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్‌లలో చురుకుగా పాల్గొనేవాడు. ఆ సిద్ధాంతాలకు బాగా ఆకర్షితుడైనాడు. అయినా మనసు నెమ్మది దొరకలేదు. స్నేహితులతో కలసి అప్పుడప్పుడు మత్తుపానీయములు త్రాగడం మొదలెట్టారు. అయితే కొద్దినెలలలోనే త్రాగుడుకు బానిసయ్యాడు. కొద్దిరోజులలోనే ఈ సంగతి తన కుటుంబములోని వారందరికి తెలిసిపోయి అందరు అతనిని హీనపరిచేవారు. ఒకరోజు ఉదయం నాలుగున్నర గంటలకు సారాయి అంగడి వద్దకు వెళ్ళాడు. ఆ అంగడి ఆరున్నరకు తెరుస్తారు. ఆ షాపు ఎదురుగా నిలబడ్డాడు. రోజు పేపరు అమ్మే కుర్రాడు రామ్‌ను చూచి ఈ సారాయి అంగడి వద్ద నిలుచుండి సమయము వృధా పరచకుండా ఏదైనా దైవమందిరానికి వెళ్ళరాదా? నీకు మనస్సు నెమ్మది కలుగుతుంది అన్నాడు.

నేను మన దేశములోని ముప్పయి మూడు కోట్ల దేవతలను దేవుళ్ళను పూజించాను కాని నాకు మనసు నెమ్మది లేదు. ఈ ముప్పయి మూడు దేవాలయములలోని దేవుళ్ళందరు కలసి చెయ్యలేని పనిని ఒక్క సారాయి సీసా చేస్తుంది అన్నాడు విచారంగా.

అప్పుడు పేపరు అమ్మే ఆయన రామును చూసి జాలిపడి ఇంటికి తిరిగివెళ్ళి – స్కూలులో తన కుమార్తెకు గిద్యోనీయులు ఇచ్చిన క్రొత్తనిబంధన బ్లూరంగు అట్ట కలిగినది తీసుకొనివచ్చి దానిని రాముకు ఇచ్చి, సారాయి అంగడి తెరిచేవరకు ఈ పుస్తకము చూస్తూవుండు అని చెప్పి వెళ్ళిపోయాడు.

రాము ఆ క్రొత్తనిబంధనను గబగబ తిరగవేస్తూ ఉంటే అతని కండ్లు యోహాను సువార్త 8వ అధ్యాయము 46,47 వచనాలు మీద నిలిచిపోయింది.

నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును. నేను సత్యము చెప్పుచున్న యెడల మీరెందుకు నన్ను నమ్మరు. దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులుకారు గనుకనే మీరు వినరని చెప్పెను. అలా చదువుతున్నప్పుడు అతని హృదయం కదిలించబడి క్రొత్తనిబంధనను ఇంకా చదవాలనే ఆశ పుట్టింది. ఇదంతా రాముకి క్రొత్తగా ఉండినది. ఆ క్రొత్త నిబంధనను చదువుతూ తన ఇంటికి వెళ్ళాడు. సారాయి కొనలేదు. యేసును గురించిన ఆ సంగతులు అతనికి ఆసక్తి కలిగించినవి.

యేసు జననమూ, దేవాలయములో పన్నెండు సంవత్సరముల వయస్సులో శాస్త్రులతో, పరిసయ్యులతో వాదన; సిలువ మరణము, పునరుత్థానము తన హృదయాన్ని నిబ్బరపరిచాయి. మనుష్యులకు పాపవిముక్తి కలిగించుటకు ఆయన తిరిగి లేచుట. ఆయన చేసిన అద్భుతక్రియలు అన్నీ రామును ఆకర్షించినవి. ఆయన క్రొత్తనిబంధన చదువు తుంటె రచయిత నేరుగా తనతో మాట్లాడినట్లుగా అనిపించింది. రాము తన హృదయములో తన పాప జీవితాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. తన పాపముల కొరకు పశ్చాత్తాపపడ్డాడు. వెంటనే తన హృదయమంతా తేలిక అయిపోయింది. ఇంతవరకు ఖాళీగా శూన్యంగా ఉండిన

**తరువాయిభాగం 25వ పేజిలో**

# ఆల్బర్ట్

లియో టాల్‌స్టాయ్

నీవెప్పుడైనా ప్రేమలో పడ్డావా అని డెలినోవ్ అడిగాడు. ఆల్బర్టు కొంచెంసేపు డెలినోవ్ ముఖంలోకి చూసి ఆ ప్రశ్న ఎందుకు అడిగావు అని అతని కళ్ళలోకి చూస్తూ నేను నీకు అంతా చెబుతాను. నేను నిన్ను మోసం చెయ్యను కాని మొదటినుండి అంతా చెబుతాను అన్నాడు ఆల్బర్టు. అన్నా ఇవానోవ్నా మీకు అంతా చెప్పియుండాలి. నేను పిచ్చివాడినని ఆమె అందరికి చెబుతుంది. ఆ మాట ఒక సరదా పదం వలె చెబుతుంది. నిజం ఆమె చాలా మంచిది. నేను కొంతకాలం క్రితం బాగాలేను. కొంచెం ఆగి డెలినోవ్ కళ్ళలోకి చూస్తూ నేనెప్పుడైనా ప్రేమలో పడ్డానా? అని అడిగాడు. నిజమే నేను ప్రేమలో పడ్డాను. నేను ఒపేరాలో రెండవ వయొలిన్ మాస్టర్‌గా పనిచేసేటప్పుడు ఆమె స్టేజి ప్రక్కన ఉన్న ప్రేక్షకుల గదిలో కూర్చునేది.

ఆమె పేరు అందరికి తెలుసు. నేను పేరు ఎందుకు చెప్పాలి? ఆమె చాలా ధనవంతురాలు. నేను చాలా బీద వాయిద్యగాడిని. ఆమె ఇంటికి ఆహ్వానించబడ్డాను. నేనెంత సంతోషించానో చెప్పలేను.

అలా నీవు ఆమె ఇంటికి చాలాసార్లు వెళ్ళావా? అన్నాడు డెలినోవ్. ఒక్కసారి వెళ్ళాను ఒక్కసారే! కాని నేను పిచ్చివాడ్ని. చాలా బీదవాడిని.

నీవక్కడ ఏమి చేశావు? అన్నాడు డెలినోవ్.

అబ్బా! నేనేదీ చెప్పలేను అని తన ముఖాన్ని రెండు చేతులతో కప్పుకొని కొంచెంసేపు మౌనంగా ఉన్నాడు.

వాయిద్య బృందము దగ్గరకు ఆ రోజు కొంచెం ఆలస్యముగా పెట్రోవ్‌తో కలిసి వచ్చాను. ఆమె తన బాక్సు చివర కూర్చుని ఉంది. అమెతో ఒక మిలటరీ అతను మాట్లాడుతున్నాడు. అతనెవరో నాకు తెలియదు. ఆమె తెల్లని డ్రస్‌లో ముత్యాలహారము పెట్టుకొని కూర్చుంది. అతనితో ఆమె మాట్లాడుతూనే నా వైపు చూచింది. అలా రెండుసార్లు చూచింది. ఆమె నన్ను గురించి అతనితో మాట్లాడుతున్నది అనుకున్నాను. తరువాత నేను వాయిద్య బృందములో లేకుండా ఆమె ప్రక్కన బాక్సుపై కూర్చుని ఉన్నాను. ఇదెలా సాధ్యము? నేను చాలా బీదవాడిని అన్నాడు ఆల్బర్ట్.

అదంతా నీ ఊహామాత్రమే అన్నాడు డెలినోవ్.

కాదు, కాదు. ఆ విషయం నేనెలా చెప్పాలో నాకు తెలియడం లేదు. నేను ఆమె చేతిని ముద్దు పెట్టుకున్నాను. ఆమె ప్రక్కన నిలుచుండి ఏడ్చాను. ఆమెతో చాలా మాట్లాడాను. ఆమె వ్రాసుకున్న సెంటు గాలి పీల్చాను. ఒక్క రాత్రిలో ఆమె చాలా విషయాలు చెప్పింది. తర్వాత నా వయొలిన్‌తోచాలా పాటలు వాయించాను. నేను ఇది నమ్మలేకపోయాను. నాకు చాలా భయమేసింది, నేను నా తల విషయమే భయపడ్డాను. మరి మీరేమనుకుంటున్నారు? అన్నాడు.

ఇద్దరు కొంచెంసేపు నిశ్శబ్దంగా ఉన్నారు. ఆల్బర్టు వయొలిన్ కొంచెంసేపు వాయించి మళ్ళీ ప్రక్కన పెట్టి ఇప్పుడు నాతో వస్తారా? అన్నాడు.

ఎక్కడికి అన్నాడు డెలినోవ్.

అన్నా ఇవానోవ్నా వద్దకు. అక్కడ చాలామంది జనం ఉంటారు. సంతోషంగా ఉంటారు అన్నాడు ఆల్బర్టు.

ఆ చోటికి వెళ్ళవద్దు అన్నాడు.

ఆల్బర్టు వయొలిన్ ప్రక్కన పెట్టేశాడు. నేను ఇక్కడే ఉండాలా? అని బల్లమీద చూశాడు. బ్రాందీ బల్లమీద లేదు. గదిలోనుండి బయటకు వెళ్ళిపోయాడు.

డెలినోవ్ జాకర్‌వైపు చూస్తూ ఈ రాత్రి అతనిని ఎక్కడికి వెళ్ళనివ్వద్దు అని చెప్పాడు. మరునాడు సెలవురోజున డెలినోవ్ సిద్ధపడి కాఫీ త్రాగి ఓ పుస్తకం చదువుతున్నాడు. ఆల్బర్టు ఎక్కడ ఉన్నాడో తెలియడం లేదు. జాకర్ జాగ్రత్తగా భోజనాల గది తలుపు శబ్దం కాకుండా తెరిచాడు.

మీరు నమ్ముతారా? అతను ఏ వస్త్రము పరచుకో కుండా సోఫాలో పడుకొని నిద్రపోతున్నాడు అన్నాడు.

మధ్యాహ్ననికల్లా దగ్గటం సకిలించడం వంటి శబ్దాలు వస్తున్నాయి. జాకర్ యొక్క దయగల స్వరము వింటున్నాడు. ఏమిటి సంగతి అన్నాడు డెలినోవ్. ఇక్కడ

ఉక్కపోస్తుంది కాని ఆల్బర్టు లేచి ముఖమైనా కడుక్కోలేదు. మాటిమాటికి మందు అడుగుతున్నాడు అన్నాడు జాకర్. ఇవ్వొద్దు అని పుస్తకం చదువుకుంటూనే భోజనశాలలో ఆల్బర్టు ఏమి మాట్లాడుతాడో అని చెవులు అటుపెట్టాడు. రెండు గంటలు గడచిన తర్వాత గుడ్డలు మార్చుకొని ఆల్బర్టు ఉన్న చోటికి వచ్చాడు. ఆల్బర్టు కిటికి మీద నిశ్శబ్ధంగా కూర్చుని ఉన్నాడు. డెలినోవ్ ఏమి అధైర్యపడలేదు. ఆల్బర్టు డెలినోవ్‌ను చూసి నవ్వబోయాడు. కాని లాభం లేకపోయింది. లేచి భోంచెయ్యండి అన్నాడు డెలినోవ్. వద్దండి వద్దు అన్నాడు ఆల్బర్టు. మీరు కావాలంటే వయొలిన్ వాయించుకోండి అని వయొలిన్ అతని దగ్గరగా పెట్టాడు. కాని ఆల్బర్టు తల త్రిప్పలేదు. నేను చాలా బలహీనంగా ఉన్నాను. అసలు వాయించలేను. డెలినోవ్ బయట వీధిలోకి వెళ్ళిపోయాడు.సాయంకాలం తిరిగి వచ్చిన తర్వాత నువ్వు భోంచేశావా? అని ఆల్బర్టుని అడిగాడు. ఆల్బర్టు డెలినోవ్ వైపు నిరాశగా చూశాడు. నాటకశాల యజమానితో మీ విషయం ప్రస్తావించాను. ఆయన మిమ్మల్ని పనిలో పెట్టుకుంటానని చెప్పాడు. సంతోషంగా మిమ్మల్ని రమ్మన్నాడు అని చెప్పాడు అన్నాడు ఆల్బర్ట్ థ్యాంక్స్ అని, కాని వయొలిన్ వాయించేస్థితిలో లేను అని ప్రక్కన గదిలోకి వెళ్ళిపోయాడు. కొంచెంసేపట్లో ఆల్బర్టు వయొలిన్ చేత పట్టుకొని బయటకు వచ్చి వయొలిన్ కుర్చీలో పెట్టి మరలా మాయమైపోయాడు. అది చూచి డెలినోవ్ ఇంతకంటే నేనేమి చెయ్యగలను అన్నాడు.

* * *

ఆరాత్రి కొంచెం ఆలస్యంగా ఇంట్లోకి వస్తూ ఆల్బర్టు ఎట్లున్నాడు? అని జాకర్‌ను అడిగాడు. ఏమి బాగాలేదు. ఆల్బర్టు చాలా విసుగ్గా ఉండి రెండు మూడుసార్లు ఓడ్కా కావాలని అడిగాడు. విసుగుపుట్టి నేను ఒకసారి ఒక గ్లాసు ఇచ్చాను. అలా ఇవ్వకపోతే చస్తాడేమో అనిపించింది.

వయొలిన్ వాయించాడా? అన్నాడు డెలినోవ్.

లేదు అసలు వాయించలేదు. మీరు అతనికి డ్రింక్ ఇవ్వొద్దన్నారుగా అన్నాడు జాకర్.

వద్దు. మరొకరోజు కనిపెడదాము, ఏమి జరుగుతుందో. ఇప్పుడు అతను ఏమి చేస్తున్నాడో అన్నాడు. తెల్లవారిన తర్వాత జాకర్ తన యజమాని దగ్గరకు వచ్చి రాత్రంతా అతను నిద్రపోలేదు. వంటగదిలోకి వెళ్ళాడు. బీరువాలు తెరవాలని చూచాడు. అయితే అన్నిటికి తాళాలు వేసివున్నాయి. జాకర్ నిద్రపోయినట్లు నటించాడని ఆల్బర్టు ఆల్బర్టు ఏదో పెద్ద పెద్దగా తనలో తాను మాట్లాడుకుంటు న్నాడు అని చెప్పాడు. సాయంకాలం డెలినోవ్ ఇంటికి వచ్చేటప్పటికి ఆల్బర్టు చాలా అసహనంగా ఉన్నాడు.

అయితే ఈ రాత్రి గడవనివ్వు రేపు ఉదయాన్నే అతనితో మాట్లాడతాను. నేను చెప్పినట్లు జీవిస్తానంటే ఇక్కడ ఉంచుకుంటాను. లేకపోతే వెళ్ళు అని చెబుతాను అని ఇంతకంటే ఎవరైనా ఏమి చెయ్యగలరు? అని అనుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు. తన గదిలో పండుకొని ఇంతకంటే ఒక మనిషిని బాగుచెయ్యాలని అనుకొని ఒక దరిద్రుడ్ని నా ఇంటిలోకి తీసుకొచ్చి నా ముఖ్య స్నేహితులను ఇంటికి రాకుండా చేశాను అనుకున్నాడు. తనను తాను బాగుచేసుకోవడానికి అతను ఏమి ప్రయత్నాలు చెయ్యడం లేదు. అతని జీవితంలో గౌరవంగా గొప్పగా బ్రతకాలనే ఆశ లేనట్లున్నది. ఇలా ఆలోచిస్తూ వెంటనే ఆల్బర్టుని ఇంట్లోనుంచి పంపించెయ్యాలి అనుకున్నాడు. కాని రేపు చూద్దాములే అని పండుకున్నాడు. దేవునికి తెలుసు నేను అతనికి ఎంత మేలు చెయ్యగలనో అని అనుకున్నాడు.

మధ్యరాత్రిలో ఏదో బీరువా హాలులో పడిపోయిన శబ్ధం. ఇద్దరు పెద్దగా మాట్లాడుకుంటున్న శబ్ధం.

అది విని లేచి ఓ క్యాండిల్ ముట్టించి వచ్చాడు. పెద్దవాకిలికి అడ్డంగా జాకర్ నిలుచున్నాడు. ఆల్బర్ట్ ఏదో గొణుగుతున్నాడు. ఉండు యజమానిని పిలుస్తాను అంటున్నాడు జాకర్.

నీవు ఆగు ముందు. నేనెక్కడికైనా ఎలా అయినా వెళ్ళగలను. హక్కు నాకుంది. నన్ను మీరిక్కడ ఆపెయ్యలేరు అని ఆల్బర్టు అరుస్తున్నాడు. నేను పోలీసులకు ఈ సంగతి రిపోర్టు చేస్తాను అంటున్నాడు. డెలినోవ్‌ను చూసి జాకర్ తలుపుకు వీపు ఆనించి రాత్రి నేను నిద్రపోయేటప్పుడు నా జేబీలో నుండి తాళం తీసుకొని ఫుల్ బాటిల్ ఓడ్కా త్రాగి

**తరువాయి భాగం 24 వ పేజీలో**

# యోగ్యురాలు



**(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)**

**రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.**

**1967వ సంవత్సరము మే నెల - క్రీస్తు విజయము అను మాసపత్రికలో ప్రచురించబడినది. 8,9,10,11 పేజీలు :**

**పరలోకము యొక్క మహిమకరమైన తారా మండలములో మరియొక నక్షత్రము :**

అసలు చెప్పవలెనంటే సంతోషమ్మగారు మాకు ఏమాత్రము తెలియకుండా ఉండెను. ఆ ప్రాంతము లన్నిటిలో ఎంతోమంది ప్రజలకు తెలిసిన నాయనను గూర్చి ఆమె విననైనా లేదు. ఇది కొంతవరకు మనము చేరుటకు మారుమూల గ్రామమైయుండెను.

మద్రాసునుండి దానియేలు వచ్చి ఊరిలో ఉజ్జీవ కూటములు జరిగించును అని ప్రభువు ఆమెతో చెప్పెను. ఈ విషయము ఆమె తన భర్తతో చెప్పగా ఆయన దాని విషయము పరిహాసము చేయకుండా అత్యాశ్చర్యకరమైన దైవ ప్రత్యక్షతయని గ్రహించెను. మద్రాసులో దానియేలు అను పేరుగల దైవజనుడున్నాడా అని విచారింప మొదలుపెట్టెను.

ఇట్టి సమయములో చాలా ఆశ్చర్యకరమైన రీతిగా ఎవరో ఒక కరపత్రము ఆమె కందించిరి. ఆ ఊరికి సుమారు ముప్పదిమైళ్ళ దూరములోనున్న బాపట్లలో ఉజ్జీవ కూటములు జరుగునని ఆ కరపత్రములలో నుండెను. దాని ముఖ్య ప్రసంగికులు మద్రాసు నుండి వచ్చు దానియేలు గారని వ్రాయబడియుండెను. కాబట్టి ప్రభువామెతో చెప్పినట్లు దానియేలు ఈయనేనా లేక వేరొక దానియేలుగారు మద్రాసులో ఉన్నారా? కనుగొనవలెనని బయలుదేరెను.

కూటములలో ఆమె దేవుని వాక్యము వినిన తర్వాత దేవుడు తనతో చెప్పినటువంటి దానియేలుగారు అను దైవజనుని కొరకు తాను సాగించిన అన్వేషణ సమాప్తమైనదని తన హృదయములో నమ్మెను. బాపట్లలోనున్న మన సువార్తికుడైన డి. దేవసహాయం గారిని కలుసుకొని తనను నాయనకు పరిచయం చేయవలెనని బ్రతిమాలుకొనెను.

ఆమెను మొదట కలుసుకొనినపుడు నాయన బహు దయతో మాట్లాడెను. కాని ఆయనకు విస్తారమైన కూటముల కార్యక్రమములుండినందున దగ్గుబాడు అను ఆమె గ్రామమునకు వెళ్ళుట దాదాపు అసాధ్యమని చెప్పెను. కాని, సంతోషమ్మగారు అధైర్యపడే మనిషికాదు. ఆమె ప్రార్థనలో పట్టుదలగా పోరాడే శూరురాలై యుండి దేవుని కోర్టులో తన వ్యాజ్యమును ఎట్లు నడిపించవలయునో ఎరిగియుండిన స్త్రీ.

ఆమె ఉండిన జిల్లాలో ఊరిలో మన సహవాసపు సువార్తికులందరికి ఒక ప్రత్యేకమైన రిట్రీటు కూటములను నాయన ఏర్పాటుచేసియున్నాడని విని తన వ్యాజ్యమును సాధించుటకై ఆ స్థలమునకు వెళ్ళెను. నాయన ఆమెను చూచి అమ్మా! ఈ కూటములు సువార్తికులకు మాత్రమే. కాబట్టి నీవీ కూటములకు రాకూడదు అని పలికిరి. ఆమె గ్రామమునకు నిజముగా వెళ్ళగలిగెదనను నిరీక్షణ అప్పుడుకూడా ఆమెకు చూపించలేకపోయెను. ఏ మనుష్యుని యొక్క బలవంతము వలన గాక ఆ గ్రామమునకు వెళ్లుమని ప్రభువు నడిపించినట్లయితే తప్పకుండా దేవునికి విధేయుడగు దేవుని సేవకుడు ఈయన అని తన హృదయములో సంపూర్తిగా తృప్తిచెందెను. యేసుప్రభువు ఎదుట తన వ్యాజ్యమును గెల్చిన కానాను స్త్రీని దయచేసి జ్ఞాపకముంచుకొనుమని వివరముగా నాయన ఎదుట చెప్పుకొని ఆ స్థలము విడిచి వెళ్ళిపోయెను.

చివరగా నాయన ఒక్క దినమునకు మాత్రమే వచ్చెదనని ఆమెకు వాగ్దానము చేసెను.

**(సశేషం)**

శీలతో సఖ్యంగా ఉన్నప్పుడు! ఇలా ఒంటరి తనంలో ఆమెను తలచుకుంటూ సమయం స్పీడుగా గడిచిపోయేది. ఇప్పుడు ఒంటరితనం భయంకరముగా బాధిస్తుంది. అసలు శీలకు దెబ్బ తగలగానే నెప్పి మాయమై పోయింది. అంటే అసలు దెబ్బతగలలేదన్నమాట. ఎంత పెద్ద దెబ్బకు – దానికి తగినంత బాధ ఉంటుంది. నాకు దెబ్బతగిలినా నొప్పి ఉండదు అని చెప్పే మానవుడు – వాడు అసలు మానవుడు కాడు. దేవునిలో ఉండటము అంటే అదేమి మంత్రము వేసినట్టు కాదు. కొంత అలజడిని తగ్గిస్తుంది. అంటే గతంలో తెలిసినవాళ్ళు నేనేదో తప్పుచేసినవానివలెను – లేక పాపము చేసిన వానివలెను చూసేవారు.

జేసురాన్ మళయాళీ యవ్వనస్తుడు. చాలా విశ్వాసి. రెండు రోజుల తర్వాత మెస్‌లో భోజనమునకు కూర్చున్నప్పుడు అడిగాడు. ఏమిటి ఎప్పుడు ఏదో ఆలోచిస్తుంటావు. దిగులుగా ఉంటావు అన్నాడు. నేనేమి మాట్లడలేదు.

ఒంగోలు వెళ్ళాలని ఉన్నదా? అని అడిగాడు.

ఏమిలేదు అని తప్పించుకోబోయాను. అతను రెండుసార్లు అలా అడిగిన తర్వాత ఒకసారి రూంలో అడిగాడు. ఏం లేదు అన్నాను.

ఏమిలేదు అని అంటే సరిపోదు ఏమి లేకుంటే నేనెందుకు అడుగుతాను. నాకేమి పనిలేదా? అన్నాను. మరలా కొంచెం ఆగి ప్రేమ వ్యవహారమా? అన్నాడు.

నేను మౌనంగా ఉన్నాను.

అది ఏమి తప్పుకాదు. పాపముకాదు. ఇది సహజము. దానికెందుకు బాధపడేది. అని కొంచెం ఆగి మీ తెలుగువాళ్ళే ప్రేమిస్తారా? తమిళులు ప్రేమిస్తారు, కన్నడ వాళ్ళు ప్రేమిస్తారు. ప్రపంచంలో ప్రతి మానవుడు ప్రేమిస్తాడు. ఇది చాలా సహజమైనది అన్నాడు.

ఇలా ఎందుకు జరగాలి అన్నాను.

మనిషికి దేవుడు పెట్టిన గుణాలలో ప్రేమించటం ఒకటి కాదా? అన్నాడు.

మరి నేనేదో గొప్ప తప్పిదం చేసిన వానిలా భావిస్తారే పెద్దలు అన్నాను. పెద్దలు అలా చూడకపోతే పిల్లలు నిజంగానే తప్పుచేస్తారు అందుకని. అయినా ప్రభువు నీకు దగ్గరగా ఉన్నాడు. నీతో ఉన్నాడు. జరిగేది జరగక మానదు. వాళ్ళ పెద్దలు బాధపడకుండా ప్రవర్తించు. ఎందుకంటే ఇతరులు హృదయాలను నొప్పించడం మన ప్రభువుకు ఇష్టం ఉండదు. ఇంతకుముందు నీ హృదయంలో ప్రేమను ఎలా పెంచుకున్నావో – అదే ప్రేమను వాక్యము మీద యేసు గురించిన ధ్యానము మీదికి మళ్ళించు. సంతోషం ఎలా శాశ్వతము కాదు, దుఃఖము కూడా శాశ్వతము కాదు అన్నాడు జేసురాన్ శాంతముగా.

మరలా నా ముఖంలోకి చూస్తూ నీకు ఎక్కడ ఎవరు ఎదురైనా 20 సంవత్సరాలు దాటిన వారిని ఎవరినైనా ఏ స్థాయి వారినయినా చూసినప్పుడు వీళ్ళుకూడా ఇప్పుడు నువ్వుపడిన వేదన అనుభవించిన వారేనని తెలుసుకుంటావు అన్నాడు.

నేను ఒంగోలులో ప్రత్యేకముగా అడుగున కారు టైరు మీద డిజైన్‌తో అడుగు కుట్టుంచుకున్న కొత్త చెప్పులు ఆరాత్రి కనిపించలేదు. ఎంత వెదికినా దొరకలేదు. ఇసుకలో నడుస్తుంటే చక్కని డిజైన్ నేలమీద పడేది. అందువలన కొంచెం దిగులుపడ్డాను. ఎటుతిరిగి ఎవరి ఊర్లోకి వాళ్ళు తిరిగివెళుతున్నారు కనుక ఈ రాత్రి నా చెప్పులను పెట్టెలో పెట్టుకొని తీసుకెళ్ళి వాళ్ళ ఊరిలో వేసుకోవచ్చును అని ఈ ఆఖరి రాత్రి వాటిని దొంగిలించారు అనుకున్నాను. ఆ సాయంకాలం సెమినరి క్యాంపస్ అంతా మూడు వంతులు ఖాళీ అయినది. తెల్లవారి బ్యాచలర్స్ క్వార్టర్సులో జేసురాన్‌తో కలిసి నలుగురం మాత్రమే ఉన్నాము.

మధ్యాహ్నం భోజనమునకు క్యాంపస్‌లో ఓ ఇంటికి భోజనానికి మేమిద్దరం వెళ్ళి క్వార్టర్సుకు

తిరిగివస్తుంటే ఇసుకలో నా తప్పిపోయిన చెప్పుల అడుగు డిజైన్ చక్కగా కనబడుతున్నది. జేసురాస్ ఆ చెప్పుల జాడను బట్టి నన్ను నడిపిస్తూ మా క్వార్టర్ దాటి వెనుకవైపున ఉన్న స్థానిక క్రైస్తవుల ఇండ్లవైపుగా నడిపించాడు. అలా ఆ క్రైస్తవుల ఇంటి మధ్యలో ఓ ఇంటి వద్ద ఆ చెప్పుల జాడ ఆగిపోయింది. వాకిట్లో నల్లగా ఆ చెప్పుల జతను చూశాము. నేను చెప్పులు లేకుండానే నడుస్తున్నాను. జేసురాస్ ఆ చెప్పులు వేసుకొని రా బ్రదర్ అన్నాడు. నేను ఆ చెప్పులు వేసుకున్నాను. ఇప్పుడు నేను ఎటువెళ్తే అటు ఆ చెప్పు డిజైన్ ఇసుకలో పడుతుంది.

ఇక్కడ ఒక పేషెంటు ఉన్నాడు. చూసి పోదాము అంటూ ప్రక్క వరుసలో ఉన్న ఇండ్లలో చిన్న తాటాకుల ఇంటి వద్ద ఆగి సార్ అని పిలిచాడు. వాకిట్లో చిన్న నులక మంచం మీద ఓ పది సంవత్సరముల పిల్లవాడు దుప్పటి పూర్తిగా కప్పుకొని పండుకొనినట్లుగా అనిపించింది. ఆకారము పది సంవత్సరముల వయస్సు ఉండవచ్చును. కాని స్వరము మాత్రం అరవై సంవత్సరముల వానిదే. ముఖం కనపడకుండా దుప్పటి కప్పుకున్నాడు.

స్వరము గుర్తుపెట్టి దుప్పటిలో నుండి రా జేసురాస్ కూర్చో అని ఏమేవ్ జేసురాస్ వచ్చాడు రా అని పెద్దగా అరిచాడు. మేమిద్దరము మాట్లాడకుండా నిలుచున్నాము. రెండు నిమిషాలు ఆగి ఓ చెడ్డ బూతు మాటతో ప్రారంభించి ఆ ముసుకు పెద్ద మనిషి భార్యను తిడుతూ పిలుస్తున్నాడు అలా నాలుగు బూతు మాటలు మరలా పెద్దగా పలికి భార్యను పిలిచాడు. ఇంటి లోపలినుండి ఓ ముసలామె వచ్చి వస్తున్నానయ్యా తొందరపడితే ఎలా? అని సౌమ్యంగా జవాబు చెప్పింది. కాని ఆయన మరి రెండు చిన్న బూతుమాటలు పలికి అబ్బాయికి కుర్చీ వెయ్యి టీ తీసుకొనిరా అని తలమీద ముసుకుతీశాడు. మనిషి బలహీనంగా ఎముకల గూడు అయినా మీసాలు మాత్రం చాలా పెద్దవి. తెల్లగా ఉన్నవి.

నన్ను చూసి ఈయన ఎవరు? అన్నాడు.

నా స్నేహితుడు ఒంగోలు అన్నాడు జేసురాస్.

కూర్చోండి అన్నాడు.

లేదు మేము వెళ్తాము. పని ఉంది. ప్రార్థన చేసి వెళ్తాము అన్నాడు. ఆ ముసలామె టీ త్రాగి వెళ్ళండయ్యా అన్నది.

లేదమ్మా రేపు వస్తాము అని ప్రార్థన చెయ్యటం మొదలుపెట్టాడు. మేము కండ్లు తెరిచేటప్పటికి నా వెనుక ఓ యవ్వనస్తుడు ముప్పయి సంవత్సరముల వయస్సున్న వాడు నా చెప్పులు తీసుకొని నిలుచున్నాడు.

ఆ చెప్పులు నావే అన్నాను.

లేదండి నేను నిన్న కావలిలో కొన్నాను అన్నాడు.

నువ్వు నిన్న కావలి ఎప్పుడు పోయావురా ఇక్కడే ఉన్నావుగా అన్నాడు ఆ మీసాలాయన.

నేను ఈ యూత్ క్యాంపుకు రాకముందు ఒంగోలులో స్పెషల్‌గా డిజైన్ చేయించి కుట్టించాము. ఈ చెప్పులు షాపుల్లో అమ్మరు. ఒంగోలులో ఇవి కుట్టినవాని వద్దకాక మరెక్కడ ఇవి దొరకవు నిన్నటినుండి ఇవి కనబడలేదు అన్నాను.

మీటింగులకు వచ్చినవారు అందరు వెళ్ళిపోయారు అనుకొని వాడు నిన్న దొంగతనం చేసిన చెప్పులు ఈరోజు వాడటం ప్రారంభించాడు అన్నాడు. కోపంగా చెప్పుల దొంగ వైపు చూస్తూ ఆ చెప్పులు మీరే తీసుకోండి. వీడు చర్చిలో చిన్న పనిచేస్తుంటాడు చిన్న దొంగతనాలు చేస్తుంటాడు అన్నాడు.

జేసురాస్ నేను రూంకి బయలుదేరాము. ఆ ముసలాయన ఎవరండి? అన్నాను.

ఆయన నీకు తెలియదా? అన్నారు జేసురాస్.

తెలియదు అన్నాను.

ఆయన పేరు చెప్పి నలభై సంవత్సరాలు పాస్టరుగా చేసి రిటైరయ్యాడు అన్నాడు.

మరి ఆ బూతులు? అన్నాను.

ఇప్పుడు పాస్టరు కాదు కదా! అన్నాడు జేసురాను.

అప్పుడు ఆ మీసాల మనిషి రూపు నా మదిలో మెదిలింది. ఆరడుగుల బుర్రమీసాల పాస్టరు (1953లో) ఏడు సంవత్సరాల క్రితం చూశాను. ఆయనేనా ఈయన అన్నాను.

ఔను ఈయనే ఇప్పుడు వృద్ధాప్యములో అన్ని విషయాలలో క్షీణించి ఈ సైజుకి వచ్చాడు. నలభై సంవత్సరాలు పాస్టరుగా ఉండి ఈయనకు మిగిలినది భార్యను బూతులతో హింసించడం అన్నాడు. మరి ఆ చర్చిలో పనిచేసే యవ్వనస్తులు చర్చిలో పనిచేస్తారు కాని అక్కడే దొంగతనము చేస్తారు అన్నాడు.

చర్చిలో యాజకత్వం చేసేవారికి దేవుడంటే భయం పూర్తిగా పోతుంది. చర్చిలో లేవీయుల పనిచేసేవారికి ఆరాధింపవచ్చే వారి ఆస్తులమీద వ్యామోహాలు అని – కాబట్టి ఏలీ ఇంటి వారి దోషమునకు బలిచేతనైనను నైవేద్యము చేతనైనను ఎన్నటికి ప్రాయశ్చిత్తము చేయబడదని నేను ప్రమాణపూర్వకముగా ఆజ్ఞాపించినమాట. ఈ మాట ఎక్కడ? అన్నాడు నా వైపు చూస్తూ – సమూయేలు గ్రంథము కదా! అన్నాను.

జేసురాస్ తలవంచుకొని నడుస్తూ విచారంగా ఈయనే కాదు క్రైస్తవలోకమంతా అలానే ఉన్నది. లేకుంటే దేవుని బిడ్డలు మంచాలమీద ముడుక్కొని మరణాన్ని కాంక్షించరు అన్నాడు.

* * *

ఒంగోలు వచ్చిన తర్వాత సాయంకాలం అమ్మ నాయనతో దగ్గర దగ్గర పల్లెటూర్లలో సాయంకాలం ప్రార్థన కూటాలు నడిపించడానికి వెళ్ళేవాడిని. పగలు ఏమీ తోచేది కాదు. ఏవో పుస్తకాలు చదివినా రోజంతా ఎలా గడపాలి. పాత పత్రికలతో కొంచెం సమయమే గడిపేవాడిని.

దేవుని సేవ అంటే పాటలు పాడడం వాక్యము చెప్పటమే కాదు గాని ఇంకా చాలా పని ఉంటుంది అని ఆలోచించడం ప్రారంభించాను.

దేవుని వాక్యము మనుష్యులతో డైరెక్టుగా మాట్లాడగలదు. మనం ఆ వాక్యాన్ని మనుష్యులు చదువ గలిగినంతగా అందించాలి.

చదువువాడు పరుగెత్తుతూ చదువవీలగునట్లు నీవు ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము హబక్కుకు 2:2

కాబట్టి దేవుని వాక్యాన్ని ఎక్కడ పెట్టగలిగితే అక్కడ తగిలించాలి. గోడలమీద వ్రాయాలి అని అనుకున్నాను. వారం రోజులు ఆలోచించాను. ఈ ఆలోచనలు శీల – మీద ఆలోచనలు సగము వరకు తీసివేశాయి. ఒక మనిషిని గురించి హృదయములో ఆలోచించి, అభిమానించి, ధ్యానించి, హృదయంలో ముద్రపడిన తర్వాత ఆ వ్యక్తిని వదిలి ఉండలేము. ఆ వ్యక్తి హృదయనంతా ఆవరించి వేరే వ్యక్తుల్ని హృదయములోకి రానివ్వదు.

ఇక్కడ రామాయపట్నం యూత్ క్యాంపు తర్వాత దేవుని కృప హృదయములో ప్రవేశింప ఆహ్వానించాడు. ఆ ఆహ్వానము కొరకు దేవుడు ఎప్పుడు మనుష్యుల మధ్యలో వెదుకుతుంటాడు. ఇప్పుడు శీల స్థానంలో దేవుని ధ్యానించ దానికి ఆయన తప్పక సహాయమిస్తాడు. నా కొరకు జేసురాస్ ప్రార్థిస్తుంటాడు. క్రో దొర ప్రార్థిస్తుంటాడు. శీలా కూడా ప్రభువును ఎరిగితే? ఎలా? అది తర్వాత సంగతి. ముందు నా హృదయాన్ని స్థిరపరచుకొంటే చాలామంది హృదయాలను ప్రభువు వైపు మళ్ళించవచ్చును.

ఇంట్లో గోడకి తగిలించిన ఫోటోల సైజులో దేవుని వాక్యాన్ని మంచి ఆర్టిస్టుతో వ్రాయించి హోటళ్ళలో, షాపుల్లో, హాస్పిటల్స్‌లో పెడితే?

నా దగ్గర అయిదు రూపాయలు ఉన్నాయి. అయిదు రాపాయలు అంటే చాలా డబ్బు. మార్కెట్లో కేజి బియ్యం ఒక రూపాయకు అమ్మే రోజులు. అయిదు రూపాయలు చాలా డబ్బు కదా.

కోర్టు సెంటర్‌లో ప్రభాకర్ అనే ఆర్టిస్టు వద్దకు వెళ్లాను. ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగ జేతును మత్తయి 11:28 ఈ మాట పది అట్టల మీద వ్రాయటానికి ఎంత అవుతుంది అని అడిగాను. యాభై రూపాయలు అన్నాడు ప్రభాకర్. నా నోట మాట రాలేదు. మరొక ఆర్టిస్టు 'సూరి' వద్దకు వెళ్ళాను. అతను అంతే చెప్పాడు. బేరమాడడానికి కూడా అందుబాటులో లేదు.

డబ్బులు జేబులో వేసుకొని ఇంటి దారిపట్టాను. రంగుల కొట్టు దాటేటప్పుడు ఓ ఆలోచన వచ్చింది.

## క్విజ్ మే నెల ప్రశ్నలు 95

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**హబక్కూకు 1 నుండి 3వ అధ్యాయము వరకు**

**హబక్కూకు అనగా హత్తుకొనుట, 3:17లోని స్థితిలో దేవుని హత్తుకొనుట, ప్రవక్త తన పేరులోని భావనను వ్యక్త పరచుచున్నారని భావించవచ్చును. దానియేలు 3:17లో కనిపించె స్థితిలో ఈ హత్తుకొనుట అను భావమును పోల్చవచ్చును. హబక్కూకు సార్ధక నామధేయుడని చెప్పవచ్చును.**

**1. కల్దీయులు ఎవరిని వారికి దేవతగా భావింతురు?**

**2. మూగ విగ్రహములు మనకు బోధించునది ఏమి?**

## ఏప్రిల్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. అష్షూరు నాశనమైతే పండుగ ఎవరికి?**

**జవాబు:** యూదాకు (నహూము 1:15)

**2. 3:8లోని దీవి లేక పట్టణము గుర్తు పట్టండి!**

**జవాబు:** నైలునది సముద్రములో కలిసేముందు ఏర్పడిన దీవి వంటి డెల్టాలో కట్టబడిన ఐగుప్తు రాజధాని నో ఆమోను అనే మెంఫస్. (నహూము 3:8)

**గమనిక :** కపెర్నహూము అనగా 'నహూము యొక్క పట్టణము' అని అర్థము.

**ఏప్రిల్ నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**

## ఈ నెల పోషకులు :

**మార్చి 21 నుండి ఏప్రిల్ 25, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2500 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2000 |
| డా. పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 700 |
| అపోస్తులుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీ తాడిగిరి విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ డి.జి. రాజేశ్వర్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ యం.యస్. కృష్ణమూర్తి | చీరాల | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ పి. సువర్ణరాజు | హైదరాబాదు | 5వేలు |
| శ్రీమతి జయశీలిని | మేరీల్యాండ్ | 4000 |
| శ్రీమతి విజయ ఆనందకుమార్ మన్నార్ | పోలూరు | 2000 |
| శ్రీమతి అరుణకుమారి | కదిరి | 2000 |
| శ్రీమతి పద్మజ రాజకుమార్ | శ్రీహరికోట | 1500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాద్ | 1500 |
| శ్రీ గుర్రం ఆశీర్వాదం | కావలి | 1000 |
| డా॥ ఉషా సతీష్ | కావలి | 1000 |
| శ్రీమతి విజయ జయదేవ్ | నరసరావుపేట | 1000 |
| శ్రీమతి శారాబాయ్ సంపత్ | నెల్లూరు | 1000 |
| శ్రీమతి స్వతంత్రకుమారి | రాజమండ్రి | 1000 |
| శ్రీ స్వామిదాస్ | కదిరి | 1000 |
| శ్రీమతి శారా మార్గరేట్ | కమలాపురం | 1000 |
| బ్రదర్ కట్టుపల్లి యోహాను | తెనాలి | 1000 |
| శ్రీమతి సుఖదా నిరీక్షణకుమార్ | విజయవాడ | 1000 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 500 |
| శ్రీ రాయప్ప | నరసరావుపేట | 500 |
| శ్రీ యోగేశ్వరరావు | నరసరావుపేట | 500 |
| శ్రీమతి పుష్పాంజలి ప్రసాద్ | ఒంగోలు | 500 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 500 |
| శ్రీ ముద్దా శామ్యూల్ విల్సన్ | నెల్లూరు | 500 |
| శ్రీ రత్న జోసఫ్ | కావలి | 400 |
| బ్రదర్ హోసన్న | కావలి | 300 |
| శ్రీమతి రూతు సుధాకర్ | కావలి | 200 |

# మతమార్పిడి వాస్తవమా?

**5**

**గుండాబత్తిని, విశాఖ**

9. గ్రాహంస్టైన్స్ గారిని, ఆయన ఇద్దరు కుమారులను అగ్నిలో కాల్చివేసినపుడు ప్రతీకారంగా – క్రైస్తవులు ఎవరినైనా హిందువులపై దాడిచేశారా? లేదు కదా! కత్తిపట్టుకున్నవాడు కత్తితోనే పోతాడు. కత్తి కింద పడేయ్ అన్నారు యేసుప్రభువు. ఉపదేశము మంచిదే కదా!

10. విదేశాలనుండి నిధులు తెప్పించి, పేదవారికి ఆశ చూపించి, మతములోకి మారుస్తున్నారనేది ఒక అభియోగము. ఈ ఆలోచన పెద్ద తప్పు. ఇండియా దేశములో ఒక బీదవాడు క్రైస్తవుడైతే, ఇంగ్లీషు దేశములో గొప్పవారికి ఏమి లాభము? హిందువులే – తోటి హిందువులను కులము పేరుతో ఊరవతలకు నెట్టేస్తే – ఇంగ్లీషువారు వచ్చి దేవుని ప్రేమ వలన ఊరవతల వారిని ఊరిలోకి తెస్తే మనము సిగ్గుపడాలి కదా?

11. గుజరాత్ భూకంపము వలన కూలిపోతే, ఒరిస్సా తుఫాను వలన వణికిపోతే – ఇతర దేశాలు, కోట్లాది రూపాయలు ఇచ్చారు కదా! మతము కోసమా? మానవత కోసమా?

12. "సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనివారికి శిక్ష విధించబడునని" యేసుప్రభువు చెప్పిన మాటను శిరసావహించినవారు, ఈ దేశస్థులైనా, విదేశస్థులైనా సువార్త ప్రకటిస్తున్నారు. సాటి మానవుని సంకట స్థితికి జాలిపడి, తాము తినవలసిన సొమ్ము, తమ కష్టార్జితము ఇతరుల మేలుకొరకు ఖర్చు చేస్తున్నారు. ఇది అభినందనీయమే కాని, హానికరమైనది కాదు కదా?

13. నా కుటుంబములో ఎవరికైనా మరొకరు మేలుచేస్తే ఆనందపడతానే గాని, అసూయపడను కదా? మన దేశములోని పేదవారికొరకు మరొకరు ఉపకారము చేస్తుంటే వందనాలు చెప్పడానికి బదులు, వంకలు పెట్టడము మానవత్వమేనంటారా?

14. మతమార్పిడి కొరకు విదేశీ నిధులొస్తున్నాయి అంటుంటారు. ఈ తలంపు పూర్తిగా తప్పు. దేవుని ప్రేమను క్రియాపూర్వకంగా కనపరచాలని, దేవునివాక్యం నొక్కి వక్కాణిస్తున్నందున, కర్మయోగంలో ఒక భాగంగా పేదలకు సహాయము చేయగలవారు చేస్తున్నారే తప్ప – మతమార్పిడి కొరకుకాదు.

15. యేసయ్య – నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించవలెనని చెప్పారు. కంటికి కనబడుచున్న తోటి మానవుణ్ణి ప్రేమించకుండా, కంటికి కనబడని దేవుణ్ణి ఎలా ప్రేమించగలవు అన్నారు. అందుచేత క్రైస్తవ సంఘము పేదవారిని ఉద్ధరించుటకు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ – సహాయ సహకారాలు సాధ్యమైనంతవరకు అందిస్తుంది. అంతమాత్రాన క్రైస్తవ సంఘవ్యవస్థలో ఏ లోపాలు లేవని, ఏ నేరాలు జరుగుటలేదని అనుటకు వీలులేదు. భక్తి ఎక్కడ ఉంటుందో అక్కడనే భక్తిహీనత కూడ ఉంటుంది. ఎక్కడ సత్యముంటుందో అక్కడనే అసత్యము కూడ ఉంటుంది. నిజమైన సేవకుల లోనికి నకిలీ సేవకులు చేరుతారు గనుక వాటంతట అవే నేరాలు జరుగుచుండుట మనం చూస్తున్నాం.

నేనేమంటానంటే – నకిలీ సేవను దృష్టిలో పెట్టుకొని అసలైన దానిని, ఆశీర్వాదకరమైన దానిని అడ్డుపెట్టరాదని అంటాను.

**6. క్రైస్తవులు హిందూమతాన్ని విమర్శిస్తున్నారా?**

ఏ మతంలోనైనా – రెండు రకాలైన విషయాలు ఉంటాయి.

1. కర్మకాండ 2. జ్ఞానకాండ

ఏమతంలోనైనా ప్రజలు రెండు రకాలు

1. పూజారి వర్గం 2. భక్తుల వర్గం

కర్మకాండ – అది చేయాలి, ఇది చేయాలి. ఇది చేయాలంటే అది ఇవ్వాలి. అది చెయ్యాలంటే ఇది ఇవ్వాలి అని నేర్పిస్తారు. జ్ఞానకాండ వలన ప్రజలు ప్రభావితులై దేవుని తెలుసుకుంటారు. కర్మకాండను జ్ఞానకాండ ఆక్షేపిస్తుంది. వేదాలలో ఉన్న కర్మకాండను జ్ఞానకాండ ఆక్షేపిస్తుంది. బైబిలు గ్రంధములో కూడా ఇదే విధమైన ఉపదేశం ఉంది.

అది విమర్శించుట కాదు. దేవుని గురించి,

దైవభక్తిని గురించి క్రైస్తవులు చెప్పేవన్ని వేదాలలో ఉన్నవే. వేదాలలో ఉన్నవన్నీ ప్రజలలో ఎక్కువమందికి తెలియదు. బైబిలు గ్రంథమునుండి చెప్పుచున్నందున, మా మతాన్ని విమర్శిస్తున్నారు అని పొరబడుచున్నారు. ఉదాహరణకు కొన్ని చూద్దాం.

## దేవుడు పరిశుద్ధుడు

**స పర్యగాచ్ఛుక్రమకాయ**
**మవ్రణ మస్నావిరగ్ం**
**శుద్ధమపాప విద్ధం, కవిర్మనీషీ పరిభూః ।**
**స్వయంభూర్యాథా తథ్యతోఽర్థాన్**
**వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః ॥**

దేవుడు సర్వాంర్యామి, స్వచ్ఛమైనవాడు నిర్మలుడు. శరీరము లేనివాడు. వ్యాధి బాధలు లేనివాడు. శరీర స్వభావము లేనివాడు. పరిశుద్ధుడు. పాపరహితుడు. జ్ఞానవంతుడు. ఆలోచనకర్త. సమస్త ప్రపంచమును పరివేష్టించినవాడు. స్వయంభవుడు. నిత్యులగు తన జీవుల కొరకు, తగినట్లు వ్యవస్థనొనర్చెను. యజుర్వేదము 40:8

దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాదు. పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాదు. ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట ఇచ్చి స్థాపించకుండునా? సంఖ్యా కాండము 23:19

మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను. లేవీ 19:2

యెహోవా! వేల్పులలో నీవంటి వాడెవడు? పరిశుద్ధతను బట్టి నీవు మహనీయుడవు. స్తుతికీర్తనలను బట్టి పూజ్యుడవు. అద్భుతములు చేయువాడవు. నీవంటి వాడెవడు? నిర్గమ 15:11

## దేవతలను పూజించరాదు

**సంత్యజ్య హృద్గు హేశానం**
**దేవ మన్యని ప్రయాన్తి యే ।**
**తే రత్న మభివాంఛన్తి**
**త్యక్త హస్తస్థ కౌస్తుభాః ॥**

ఎవరైతే తమ హృదయ గుహయందున్న పరమేశ్వరుని విడిచి, ఇతర దేవతలను ఆరాధింతురో, అట్టివారు చేతియందలి కౌస్తుభమణి విడిచి, ఇతరమగు రత్నమును కోరువారే యగుదురు. మహోపనిషత్తు 6:20

నీవు ఏ మాత్రమైనను నీ దేవుడైన యెహోవాను మరచి, ఇతర దేవతల ననుసరించి, పూజించి, నమస్కరించిన యెడల, మీరు నిశ్చయముగా నశించి పోదురని నేడు మిమ్మును గూర్చి నేను సాక్ష్యము పలికియున్నాను. ద్వితియోపదేశకాండము 8:19

## దేవతలు అసూయపరులు

జంతువు మనిషికి సేవచేసినట్లు, మానవుడు దేవతలకు సేవచేస్తాడు. అనేక జంతువులు ఒక మనిషికి సేవచేసినట్లు, మానవులు దేవతలను సేవించుచున్నారు. ఒక జంతువు తన యజమాని సేవ విరమిస్తే, అతనికి కోపము పుట్టును. అనేక జంతువులు తమ సేవను విరమిస్తే మరెంతో కోపము వచ్చును? కావున మానవులు సత్యము తెలుసుకొనుట దేవతలకు ఇష్టముండదు.

బృహదారణ్యకోపనిషత్తు 1:4:10

దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

2 కొరింథి 4:4

## దేవతలు మోసగాళ్ళు

నిజముగా ఒక యోగి దేవతలను విడిచిపెట్టి, సృష్టికర్తను చేరుకొనుటకు ప్రయాసపడునపుడు, వారిని వదిలేస్తున్నందుకు దేవతలు అసూయ చెందుతారు. అందువలన ఆ యోగి, వారి పట్టు నుండి వేరౌచున్నందుకు, ఆ దేవతలు అనేక విధములుగ, అతనిని తప్పు, త్రోవలో నడిపించుటకు ప్రయత్నిస్తారు. శ్రీ మద్భాగవతం 11:20

వాడు గాలము వేసి మానవులందరిని గుచ్చి లాగియున్నాడు. ఉరులు ఒగ్గి చిక్కించుకొనుచున్నాడు. వాడు తన వలతో వారిని కూర్చుకొని, సంతోషపడి గంతులు వేయుచున్నాడు. కావున వల వలన మంచి భోజనమును తనకు కలుగుచున్నవని, వాడు తన వలకు బలుల నర్పించుచున్నాడు. తన ఉరులకు ధూపము వేయుచున్నాడు.

హబక్కూకు 1:15,16

# నా ఏడ్పును - ఆనంద నవ్వ జీవితమును 3

రచన - యస్. తాయప్పన్

కార్తిక్‌కు ఊపిరాడకపోవడంతో, డాక్టర్లు, నర్సులు సమయానికి ఐ.సి.యు. రూమునకు అవసరముగా వెళ్ళుటయు, చింతతో నమ్మకములేని స్థితితో తిరిగివచ్చుటయు చూశాను. హృదయవేదనతో పరుగెత్తి డాక్టర్ల దగ్గర ఏమి నాకుమారుని పరిస్థితి అని అడిగాను. మేము చేయవలసిన ప్రయత్నములన్నిటిని చేస్తున్నాం. లెట్ అజ్ హోప్ మీదేవుని దగ్గర వేడుకొనుడి అతని అనుగ్రహం మిగుల అవసరమని చెప్పి నా భుజమును తట్టి వెళ్ళిపోయారు. నా ప్రాణమే నన్ను విడిచి వెళ్ళిపోయినట్లు నా హృదయములో ఓ ఆటంకం, వేదన నా వల్ల ఏమియూ చేయలేకపోతున్నానే అని ఏడ్చువాడిని. మనస్సు అగ్ని పర్వతంలా ప్రేలి చెదరి అలాగే ఒక ఓరన వెళ్ళి కూర్చుని ఏడ్చాను. నా కండ్లలోనుండి కన్నీరు పారెను.

నా ప్రార్ధన విని, నా కన్నీటిని చూసి, నా కుమారుని స్థితిని తల వ్రాతను, కర్మ, క్రియను మార్చ శక్తిగల దైవం ఈ లోకంలో లేనేలేదా యని ఎలుగెత్తి ఏడ్చాను. తుదకు తల వ్రాతను, కర్మ క్రియను మార్చే సర్వశక్తిగల దేవుడు నా అరుపును, కన్నీటిని చూసినట్టు నా మ్రొక్కుబడికి 2000 నవంబర్2వ తారీఖున బదులు దొరికెను.

"విధి"యును మార్చగల సర్వశక్తిమంతుడు యేసుక్రీస్తు

**ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. మత్తయి 11:28**

నవంబర్ 2, 2000 సం॥ నాడు నేను మిగుల విరక్తితోను, విరిగి నలిగిన హృదయముతోను, నేను హాస్పిటల్ యొక్క ఐ.సి.యు. రిసెప్షన్‌లో ఒక ఓరన కూర్చోని ఉన్నప్పుడు నన్ను దాటిపోయిన ఒక వ్యక్తి తిరిగివచ్చి నన్ను చూసి "ఆర్ యు ఫ్రమ్ ఇండియా?" అని అడిగెను. యస్ అని చెప్పాను. ఏ ఊరు అని అడిగాడు. మద్రాస్ అని చెప్పాను. అతని పేరు జాకబ్ జార్జీనీయు అతను కేరళ రాష్ట్రమునకు చెందినవాడనియు చెప్పెను. తర్వాత ఇక్కడ ఎవరు అడ్మిట్ అయ్యారు అని అడిగారు. నేను కార్తిక్ పరిస్థితి గురించి వివరించి చెప్పాను. మిగుల అక్కరతో నేను చెప్పినవాటిని విని నీ కుమారుని కోసం నేను ప్రార్ధన చేయవచ్చా అని చాలా కనికరముతో అడిగెను. ప్లీజ్, వెళ్ళి ప్రార్ధన చేయండి. నా బిడ్డకు అన్ని ప్రార్ధనలు అవసరము అని చెప్పాను. ఆయన ప్రార్ధన చేసెను. ఆ ప్రేయర్ కనికరముతో కూడిన ప్రేయర్. హృదయమును తాకిన ప్రేయర్. దేవుని దగ్గర వేడుకోలుతో, కన్నీటితో ఎలుగెత్తి ఏడ్చి, బ్రతిమాలుకొనే ఒక స్ట్రాంగ్ అండ్ ఎఫెక్టివ్ ప్రేయర్. పెద్ద పురాణములో (సేక్కిళార్) దేవుని కాళ్ళను పట్టుకొన్నాడు ఏడ్చి బ్రతిమాలునట్లు ఉండినది అతని ప్రేయర్. టోట్టల్‌గా సరండయి, నీవే గతి అనే సంపూర్ణ శరంరాగతి స్మృతితో కూడిన ప్రార్ధన అది.

**ప్రార్ధన వల్ల జరిగిన అద్భుత మార్పులు**

"యెహోవాయే నీతిమంతులకు రక్షణాధారము బాధ కలుగునప్పుడు ఆయనే వారికి ఆశ్రయదుర్గము" కీర్తనలు 37:39

ఒక తండ్రిగా నేను నా కుమారుని కోసం ప్రార్ధన చేయుటలో ఆశ్చర్యం లేదు. కాని ఎవరో తెలియని ఒక వ్యక్తి నా కుమారుని కోసం ఏడ్చి, విలపించి ఇలా ప్రార్ధించడం నా హృదయమును తాకినది మాత్రమే గాక ఆశ్చర్యముగాను యుండినది. ఎందుకంటే నేను మాత్రం కాదు, హిందువులనేకులు తమకొరకే ప్రార్ధన చేసుకొందురు. ఇతరులకోసం ప్రార్ధన చేసే అలవాటు లేదు. ప్రార్ధనలోను మేము స్వార్ధపరులమే. నేను, నా కుటుంబం బాగుండాలని వేడుకుంటాం. ఓం శక్తి భజనమండలిలో ఎవరైనా అడిగితే గాని వారి ఇంటికెళ్ళి కుటుంబ పూజలు చేసేవారము. అంతేగాని ఎదురింటివారు, వెనకింటివారు, ప్రక్కింటివారు, మన విరోధులు, స్నేహితులు, బంధువులు ముందు వెనుక తెలియనివారు, వ్యాధిగ్రస్తులకోసం దేవుని దగ్గర ప్రార్ధన చేయుట లేదు. దానికి ఎంతగొప్ప మనస్సు కావాలి? పైగా

నోరు తెరిచి గట్టిగా ప్రార్థించే అలవాటు లేదు అన్నియు మనస్సులోనే.

ఆ పాస్టర్‌గారి ప్రార్థన విని నేను ఓ చిన్నబిడ్డవలె ఏడ్చి ఏరులు పారే కన్నీటితో ప్రార్థించాను. ఏడ్చి ప్రార్థించిన వెంటనే నా మనస్సులోని భారం, ఒత్తిడియు తక్కువయినది. మీకోసం, మీ కుమారునికోసం తరచూ ప్రార్థన చేయ నాకు తెలిసిన భారతీయులు ఇక్కడున్నారు. మీరిష్టపడితే వారిని తోడ్కొనివచ్చెదరు. వారు మీకోసం విడువక ప్రార్థించెదరు. ప్రభువు యొక్క ఆశీర్వాదమును, కృపయు నిశ్చయముగా మీ కుమారుని కాపాడునని ఆదరణ చెప్పెను. ప్లీస్, తప్పక తీసుకురండని చెప్పాను. అతను వెళ్ళి వర్గీస్ అంకుల్, ఆంటీ, శ్యామ్, మిస్సస్ శ్యామ్, జార్జ్‌జాయ్ మరియు కొందరితో వచ్చారు. ఐ.సి.యు. రిసెప్షన్‌లో ఉండిన ఒక గదిలో నా కుమారుని కోసం ఒక్క గంట సేపు వారందరు ఏడ్చి, కన్నీరు విడిచి మిగుల అక్కరతో, సంతాపం పొంది, భారముతో ప్రార్థించిరి.

మూడురోజుల తర్వాత అనగా 5-11-2000 నాడు నన్ను వారి చర్చికి తీసుకెళ్ళారు. అది ఒక చిన్న సంఘం. అందరును మళయాళ ప్రజలు. సంఘంలోని ప్రతి యొక్కరును కార్తిక్ కోసం ఏకమనస్సుతో కన్నీటితో ప్రార్థించిన పిదప నన్ను ఆసుపత్రిలో డ్రాప్ చేశారు. నేను ఆసుపత్రిలోకి వచ్చి కార్తీక్‌ను చూడగానే ఆశ్చర్యమైన ఆశ్చర్యం. వాడు కోమాస్టేజ్ నుండి బయటపడి, ఆత్మ చైతన్యం పొంది వానిని ఒక కుర్చీలో కూర్చొని బెట్టియుండిరి. నా కళ్ళను నేనే నమ్మలేదు. ప్రార్థనను విని ప్రభువు మరణలోయలలో నుండి కార్తీక్‌ను రక్షించి, వాని ప్రాణమును కాపాడెను. ప్రభువునకు కోట్లాదికోట్ల స్తోత్రమును చెల్లించాను. మూడు నెలల తర్వాత మొట్టమొదటిగా కార్తీక్ నేత్రములో జీవమాడుటయు, ఒక ప్రకాశమును నన్ను కనుగొనిన అర్థమును, తెలివిని వాని ముఖములో చూశాను. అమ్మ ఎక్కడని సైగజేసి అడిగాడు. వాడు అమెరికాలో ఉండుటయు కూడా మరచిపోయాడు.

**వాదము, వివాదము, పట్టింపుతనం**

ఎఫెసీయుల అర్తెమిదేవి మహాదేవి అని కేకలు వేసిరి. అపో.కా. 19:34.

దాని తర్వాత అనుదినం పాస్టర్ జేకబ్‌వీ మరియు కొందరును వచ్చి నాతో కొన్ని గంటల తరబడి ఉండేవారు. నాయొద్ద నుండి ఏదియు ఎదురుచూడక నాకొరకు ఏ సహాయమును చేయుటకు సిద్ధమైయుండిరి. కాని వారు ఎప్పుడు మాట్లాడినను బైబిలును, యేసుక్రీస్తును గూర్చి మాట్లాడుట గ్రహించి కాస్త హెచ్చరిక పొందాను. ఆహా వీరు మనలను మతమార్పిడి చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కాస్త జాగ్రత్తగా ఉండు అని అనుకొని తర్వాత నేను రెసిస్టు చేయ ప్రారంభించాను. వారు చెప్పే ఒక్కొక్క వాక్యమునకు బదులుగా నేను ఇది భగవద్గీతలో చెప్పబడియున్నది. ఇది రామాయణములో చెప్పబడియున్నది. ఇది మహాభారతములో చెప్పబడియున్నది. దీనినే స్వామి వివేకానంద చెప్పెను. దీని కన్న ప్రసిద్ధిగా రామలింగ స్వాముల వారు చెప్పియున్నారు అధిరోహించి మొట్టమొదటిగా వాదము చేశాను. ఆ పై వివాదము చేశాను. తర్వాత పట్టింపు తనంతో మాట్లాడాను.

కాని వారైతే తిరిగి ఎలాంటి ఆర్గ్యుమెంట్ కాని కౌంటర్ ఆర్‌గ్యుమెంట్ కాని చెయ్యలేదు. హిందూ మతమును గాని హిందూమత దైవములనైన గాని ఆచారకర్మ సాంప్రదాయములను గూర్చినైనా ఒక మాట కూడా కొరత చెప్పలేదు. వారు చెప్పిన దంతయూకూడ యేసుక్రీస్తును గూర్చియు అతను ఎలాగు మానవకోటి పాపము కోసం మరణించి, తిరిగిలేచి, ఇకను జీవిస్తున్నాడని ఆయన ప్రేమ, కృప, చేసిన అద్భుతాలు, ఆయన మనకిచ్చిన వాగ్దానములను గూర్చియే చెప్పారు. పైగా వారి ప్రతియొక్కరి జీవితంలో యేసుక్రీస్తు చేసిన అద్భుతములను గూర్చియు, దానికి వారు ఓ సజీవ సాక్షిగా ఉంటున్నారనియు చెప్పసాగిరి.

యేసుక్రీస్తును విశ్వసించుడి అతను నిశ్చయముగా కార్తిక్‌ను కాపాడుతాడని నిర్ధారించి చెప్పారు. వారు చెప్పినదానికి నిదర్శనంగా కార్తిక్‌యొక్క ఆరోగ్య స్థితిలో ఏర్పడిన అభివృద్ధిని నేను చూశాను. నమ్మకుండా ఉండలేకపోయాను. ఇవన్నియు నాకు మిగుల ఆశ్చర్యముగాను, విభ్రాంతిగాను ఉండెను.

## 14వ పేజి తరువాయిభాగం

ఇప్పుడు బయటికి వెళ్తున్నాడు అన్నాడు.

నన్నెవరు ఆపలేరు అని పెద్దగా అరుస్తున్నాడు ఆల్బర్ట్.

ఎందుకు అలా అరుస్తున్నావు? నిన్నెవరు ఇక్కడ ఆపరు అంటూ అడ్డుతొలగి నిలుచున్నారు.

ఆల్బర్టు బయటికి వచ్చి గబగబ వెళ్ళిపోయాడు. ఇక అతనికి ఏమవుతుందో అన్నాడు జాకరు డెలినోవ్‌తో.

డెలినోవ్ తల అడ్డంగా ఆడించాడు. గత రెండు సాయంకాల సమయాలలో ఆల్బర్టుతో గడిపిన సందర్భాలు జ్ఞాపకం చేసుకున్నాడు. అతను వాయిద్యం వాయించినపుడు జనులలో ముఖ్యంగా తన హృదయంలో అతను రేపిన మధుర స్మృతులు గుర్తుకు వచ్చాయి. జోబిలో పైసా లేకుండా ఇప్పుడు అతను ఎక్కడికి వెళ్ళి ఏమి చేస్తాడు అనుకున్నాడు డెలినోవ్. ఈ చలిలో పై దుప్పటి లేకుండా ఎలా? జాకర్‌ను పంపించి దుప్పటి ఇప్పిద్దామనుకున్నాడు. కాని అప్పటికే చాలా ఆలస్యమైంది.

బయట ఎక్కువ చలిగా ఉన్నదా? అన్నాడు జాకర్‌తో.

మంచు చాలా ఎక్కువగా పడుతుందయ్యా. నేను చెప్పటం మరిచాను. కట్టెలు కొనాలయ్యా అన్నాడు జాకర్.

* * *

తను త్రాగిన మద్యము వలనను జాకర్‌తో తగాదా వలనను అతని శరీరంలో విపరీతమైన వేడిపుట్టి బయట చలి అతనిని బాధించలేదు. కొంచెంసేపటికి అతని కాళ్ళు బరువెక్కాయి. కడుపు బిర్రుగా ఉన్నది. తలెత్తి డెలినోవ్ మిద్దెను చూసి వీధి విశ్రాంతిగా దీపాలతో ఉండడం చూచాడు. పైన చంద్రుని వెన్నెల బాగుంది. అతని కాళ్ళు అతను కోరినవిధంగా కాక అడ్డదిడ్డాలుగా పడుతున్నాయి.

తరువాత ఓ స్టీమ్ బోటులో రష్యారావటం, ఒక షాపులో సరదాగా పాటలు పాడడం, తన కాళ్ళు ఎటుపోతున్నాయి? అనుకున్నాడు. ప్రక్కనున్న గోడకి గుద్దుకున్నాడు. కొంచెం మైకం కమ్మినట్లుగా ఉంది. కండ్లు తెరిస్తే ఎదురుగా పెద్ద మిద్దె ఆ మిద్దె తన దగ్గరకు వస్తుంది. లోపల లైట్లు ఆరిపోయాయి. లేచి ఆ బంగళా ప్రవేశద్వారం వరకు నడిచి ముందుకు వెళ్ళాడు. ఓ పెద్ద స్టేజి. చిన్న చిన్న మనుష్యులు. ఎవరు మీరు అన్నారు. వాళ్ళు స్టేజిమీదున్న ఓ వ్యక్తిని చూపించారు. పెట్రో - ఇక్కడికెప్పుడు వచ్చావు? అన్నాడు ఆల్బర్టు. ఎదురుగా ఉన్నా నువ్వు చూడడం లేదు అన్నాడు పెట్రో. మనమందరము పూజించే పరిశుద్ధ అగ్ని అందరినీ తగలేసింది అన్నాడు ఆల్బర్టు. నువ్వు మోకాళ్ళ మీద నిలుచుని అని పెద్దగా అరిచాడు. నేను నిలుచోని అని ఆ మూలలో నుండి ఎవరు కూర్చలేని ప్రశ్నలు అన్నీ ఒకదానితో ఒకటి పొసగటం లేదు. మీకు తెలియదా నువ్వు డబ్బు అప్పు తీసుకొని తీర్చలేదని నాలుగు రోజుల క్రితం నాటకశాలలో నుండి నిన్న వెళ్లగట్టారని అన్నా ఇవానోవ్నా నీమీద పోలీసులకు ఫిర్యాదు చేసిందని అన్నారు.

అయితే నా తరపున నువ్వే మాట్లాడు. నా సంగతంతా తనకు తెలుసు కదా అని కూలబడ్డాడు ఆల్బర్టు.

పెట్రో (ఆల్బర్టు స్నేహితుడు) డెలినోవ్‌తో నీకు ఆల్బర్టును గురించి ఏమి తెలుసు. అతని జీవితం నీవు జీవించావా? అన్నాడు.

అతను ఒక స్నేహితుని దగ్గర డబ్బులు అప్పుచేసి ఎగవేశాడు. మరొక స్నేహితుడి దగ్గర వయొలిన్ తీసుకొని కుదువపెట్టాడు అన్నాడు డెలినోవ్.

అదంతా నిజమే అయినా ఇవన్నీ డెలినోవ్‌కి ఎలా తెలుసు? అని అనుకున్నాడు. దేవా! ఇవన్నీ నిజమే నేనెందుకు ఇలా చేశానో నీకు తెలుసు.

ఆల్బర్టు పెట్రో దగ్గరికి వెళ్ళి అతనిని ముద్దుపెట్టుకోవాలనుకున్నాడు. అయితే పెట్రో ఇక్కడికి రావద్దు నీవెవరివో నాకు తెలియదు అని అరిచాడు.

నాలుగు రోడ్లు కలిసే చోట పోలీసు నిలబడి నువ్వు బాగా త్రాగుడులో ఉన్నావు. నువ్వు అక్కడికి చేరలేవు. అటు పో అని అరిచాడు. ఆల్బర్టు నిలిచి చుట్టూ చూశాడు. అన్నా ఇవానోవ్నా ఇంటికి చాలా దగ్గరలో ఉన్నాడు. ఆఖరిగా తను జాకర్‌తో పోట్లాడడం మరలా తన కండ్లముందు కనబడింది. వాకిలి దగ్గరకు వెళ్ళాలంటే ఇంకొంచెం నడవాలి అనుకున్నాడు. బండ్లు, స్లెడ్జి బండ్లు వాకిట్లో ఉన్నాయి. తలుపు దగ్గరకు వెళ్ళి గంట తాడు లాగాడు. ఓ పనిపిల్ల తలుపు దగ్గరికి వచ్చి కోపంగా చూసింది. నిన్ను లోపలికి రానివ్వొద్దని చెప్పారు. వెళ్ళు అని తలుపు దదాలున

మూసింది. వాయిద్యములు – స్త్రీల ధ్వనులు వినిపించాయి. ఆల్బర్టు మెట్ల మీద కూలబడి గోడకు తల ఆనించాడు. కండ్లు మూసుకున్నాడు. వెంటనే అందమైన స్వప్నము మొదలైంది. అంతలో ఎవరో నీవు మంచి వాయిద్యగాడివి అని వినిపించింది. ఇతను చాలా ఉత్తముడు అని ఎవరో అంటున్నారు. నేను హాలు వద్దకు వెళ్తాను. వెధవ అక్కడే ఉంటాడు అనుకున్నాడు. అక్కడ ఎవరూ లేరు. ఇందాక పెట్రో నిలుచున్న చోట తనే నిలుచున్నాడు. అక్కడ పియానో వద్ద కూర్చుని వాయించసాగాడు. కొంచెం సేపటికి అలిసి పోయాడు. కొంచెం దూరంలో బెల్ మ్రోగుతుంది. కాని ఆమోత మాటలవలె ఉన్నాయి.

నువ్వు అతనిని తృణీకరించుతున్నావు. కాని ఇతను వయొలిన్ వాయించడంలో అగణ్యుడు అంటుంది. ఓ గంట ఆ మాటలు విని వాయించడం ఆపి – నిలుచుని రెండు చేతులు ఆకాశం వైపు ఎత్తాడు. హాలులో ఇంకెవరు లేరు. సడన్‌గా మనసకగా ఓ స్త్రీ కనిపించింది. మంచము మీద చేయి వేసి జాలిగా చూసింది. ఆ చూపు చూసి తను తప్పుచేసినట్లుగా అనుకున్నాడు.

ఆమె అతనిని ప్రక్కగా నడిపిస్తుంది. ఆమె ఎవరూలేరు. మెడలో హారముతో తను హృదయములో ఆరాధించిన ఆమె ఎటుచూసినా చందమామ లే – నీవే– ఆల్బర్టు ఆమెతో కలిసి ఓ చందమామ మీద పడ్డాడు. అతని కౌగిలిలో ఉన్నది. చెప్పలేని సంతోషం అనుభవించాడు. ఇది కల కాదు కదా! అనుకున్నాడు. ఇది యదార్ధము కంటే యదార్ధమైనది.

నీవెందుకు ఏడుస్తున్నావు? అని ఆమె నడిగాడు. ఆమె నిశ్శబ్ధంతో దుఃఖముతో అతనిని చూసింది. ఆ చూపు ఆల్బర్టుకు అర్ధమయింది. అయితే నేను బ్రతికే ఉన్నాను కదా! ఇది ఎలా యదార్ధమవుతుంది అన్నాడు.

ఆమె జవాబు చెప్పకుండా కదలకుండా ముందుకు చూస్తుంది.

ఇది భయంకరం. నేను బ్రతికి ఉన్నానని ఆమెకు ఎలా తెలుస్తుంది. భయంతో ప్రభువా నేను బ్రతికే ఉన్నాను. నేను బ్రతికే ఉన్నాను. ఆమెతో చెప్పండి అనుకున్నాడు.

ఇతను ఘనుడు – గొప్పవాడు అని ఎవరో అంటున్నారు. కాని ఏదో తనను గట్టిగా ఒత్తుతున్నది. చందమామ కాక నీళ్ళయినా అయి ఉండాలి. ఆమె కౌగిలి కాని ఆమె కన్నీరు కాని అతనికి అర్ధం కాలేదు. కాని అందరికి అర్ధం అయ్యేటట్లుగా చెప్పలేనని తెలుసుకున్నాడు.

అన్నా ఇవానోవ్నా ఇంటికి వచ్చిన ఇద్దరు అతిధులు వాకిట్లో పడి ఉన్న ఆల్బర్టును తట్టుకొని పడబోయారు. వారిద్దరిలో ఒకరు లోనికి వెళ్ళి ఇంటి పెద్ద దాసిని పిలిచి ఒకరిని చలికి గట్టకట్టేటట్లు వాకిట్లో పడవేయడం మానవత్వం కాదు అన్నారు.

ఓ.. అతను ఆల్బర్టు అతని వలన నాకు చావొచ్చింది అన్నాడు అనుష్కా. అతనిని తీసి ఎక్కడయినా ప్రక్కగదిలో పెట్టండి అన్నాడు ఓ పనిమనిషితో.

మరి నేను బ్రతికే ఉన్నాను కదా నన్ను పాతి పెట్టడమేమిటి అని గొణుక్కుంటున్నాడు ఆల్బర్టు – వారు అతనిని మోసుకుపోతుంటే.

---

## 12వ పేజి తరువాయిభాగం

తన హృదయము దేవుని కృపతో నిండిపోయినట్లుగా గమనించాడు.

ప్రేమించేదేవుని రామకుమార్ ఈ క్రొత్తనిబంధన ద్వారా కనుగొన్న ఆనందంతో జీవించసాగాడు. జీవముగల దేవుడు – తన పాపములకై మరణించి మరణమును జయించిలేచిన దేవుడు తనను రక్షణలోకి నడిపించాడని ఇది యేసుప్రభువు వారి ఉచితకృప అని గ్రహించినపుడు బంధువులు, స్నేహితులు దూరమయ్యారు. ఎన్నో శ్రమలకు గురిచేశారు. అయినా రామకుమార్ మారిన జీవితాన్ని గమనించినవారు అనేకులు యేసును గురించి వినడానికి ఇష్టపడ్డారు.

కనుక తన జీవితములో యేసు ప్రేమను ఎలా రుచిచూచాడో ఆ విషయాన్ని అందరికి చెప్పడం తన బాధ్యత అని గ్రహించి చెన్నైలో ఓ బైబిల్ కాలేజిలో ట్రైనింగ్ పూర్తిచేసి చెన్నైకి ఉత్తర ప్రాంతంలో యేసుప్రభువు సేవచేస్తూ కంపెనీలలో పనిచేస్తూ త్రాగుడుకు బానిసలైన వారందరి కొరకు సేవాశ్రమాలు నిర్వహిస్తున్నారు.

# యేసు ప్రేమను చూపించు సువార్తికుడు 2

**(సువా॥ యన్. జాన్‌దేవిడ్ అయ్యగారి జీవిత సాక్ష్యము, సందేశములు)**

**సేకరణ : బ్రదర్ కె. రత్నకుమార్, ఆలివ్ మినిస్ట్రీస్, చిలకలూరిపేట**

## స్టువర్టుపురంలో సేవ:-

ఆ దినములలో అధికముగా స్టువర్టుపురంలో సేవను జరిగించినారు. అక్కడ అందరూ దొంగలు, నరహంతకులు ఉండేవారు. అయితే వారి భార్యలు మొదట సువార్తను అంగీకరించేవారు. తమ భర్తల కోసం ఎంతో భారముగా ప్రార్థించేవారు, ప్రారంభములో భర్తలు ఆటంక పరచినా ఆ తరువాత బలమైన ఉజ్జీవము ప్రారంభమైనది. క్రమముగా తమ భర్తలను కూడా ప్రార్థనకు తీసుకొని వచ్చేవారు. అయితే ఒక విచిత్రమైన విషయము ఏమిటంటే అక్కడకు వచ్చే పురుషులు దేవునిని సరిగ్గా గుర్తించనందు వలన జాన్‌దేవిడ్ అయ్యగారితో ప్రార్థన చేయించుకొని వెళ్ళేవారు. అయితే సాయంత్రానికి ఒక డబ్బా కిరోసిన్ తీసుకొని వచ్చేవారు. మరొకరు డబ్బు సంచి చేతపట్టుకొని వచ్చేవారు. వారందరూ కలిసి జాన్‌దేవిడ్ అయ్యగారికి అవి ఇచ్చి ''మేము మీ చేత ప్రార్థన చేయించుకొని దొంగతనమునకు వెళ్ళినాము. నేను వెళ్ళగానే పెద్ద కిరోసిన్ డబ్బా దొంగతనము చేయడానికి దేవుడు కృపచూపినాడు. అందుకే అందులో కొంత దేవునికి ఇవ్వాలని తీసుకొని వచ్చినాను అనేవాడు. ఆ తరువాత మరొకరు అయ్యా! తమరిచేత ప్రార్థన చేయించుకొని దొంగతనమునకు వెళ్ళినాను. వెంటనే డబ్బులు కట్టలు చేతికి వచ్చినాయి. అందులో కొంత దేవునికి తీసుకొచ్చాను. దయచేసి తీసుకోండి అని బ్రతిమాలు కొనేవారు.

అయితే ఈ విషయం జాన్‌దేవిడ్ అయ్యగారికి ఎంతో బాధను కలిగించేది. అయినా పట్టువిడువక భారముతో ప్రార్థించేవారు. ఆ విధముగా పట్టుదలతో ప్రార్థించిన వెంటనే వాక్యము చెప్పగానే ఎంతోమంది కన్నీటి ప్రార్థనతో తమ పాపములు ఒప్పుకొనేవారు. దేవుని ఆత్మ అంత అధికముగా పనిచేసినాడు. అయితే ఇక్కడ జాన్‌దేవిడ్ అయ్యగారి ప్రార్థనా జీవితము తప్పకుండా తెలుపవలెను. నేను అయ్యగారిని పదే పదే ఈ విషయము అడిగినాను. అప్పుడు జాన్‌దేవిడ్ అయ్యగారు ఈవిధముగా చెప్పినారు. అప్పుడు చేసిన ప్రార్థన ఇప్పుడు ఎవరు చేస్తున్నారు? ఎడారులలో, ఇసుక దిబ్బలలో రోజులు, గంటలు కేకలు వేసి ప్రార్థించేవాడను. కన్నీటితోనే వేకువనే లేచి బిగ్గరగా ప్రార్థించేవాడను. ఆ ప్రార్థనే నన్ను బలపరచేది. ఆ విధముగా ప్రార్థన చేసి ప్రజలలో వాక్యము చెప్పగానే ప్రజలు కదిలించబడినారు అని చెప్పినారు. అవును నేటి సేవకులకు ఇది ఎంతో మాదిరికరము. ప్రార్థన అనేది మన సేవకు ప్రాణము వంటిది. ప్రార్థించకుండానే సేవను కట్టలేము. అందుకే ప్రతి సేవకుడు భారముతో, వేదనతో వేకువనే లేచి ప్రార్థించుట తప్పకుండా అలవాటు చేసుకోవాలి. మనం ఉజ్జీవించబడకుండా ప్రజలను ఉజ్జీవింపచేయలేము ప్రార్థన ద్వారా గొప్ప కార్యములు చేయగలమని తెలుపుటకు జాన్‌దేవిడ్ అయ్యగారు మంచి మాదిరికరముగా ఉన్నారు.

ఈ విధముగా ఎంతో కష్టపడి సేవచేయుచున్న తరుణంలో దేవుడు ఆయన ద్వారా జరిగించుచున్న గొప్పకార్యములను చూడలేని వారు వ్యతిరేకముగా ప్రచారము చేయుట ప్రారంభించినారు. చీరాల పట్టణంలో గొప్ప సువార్త సభలను ఏర్పాటు చేసి ఒక ప్రముఖ దైవజనుని వాక్యము అందించడానికి పిలిచినారు. అయితే క్రీస్తును విశ్వసించినవారే అయ్యగారిని ఎంతో వ్యతిరేకించి ఎంతో కష్టపడి చేసిన సేవను చీరాలలో వేరే వారు స్వాధీనం చేసుకున్నారు. అవును నేటి దినములలో ఇది ఒక పద్ధతి అయినది. ఇతరులు సంపాదించిన వాటిని సంపాదించుట ఎంతో తేలికైనది. అందుకే యిర్మియా 17:11లో "తాను పెట్టని గుడ్లను పొదుగు కౌజుపిట్ట" అని అటువంటి వారి గురించి వ్రాయబడినది. అయితే జాన్‌దేవిడ్ అయ్యగారు వారితో పోరాడలేదు. తనను వ్యతిరేకించిన వారికే అక్కడి సేవను విడిచిపెట్టినారు.

స్టువర్టుపురంలో కూడా ఇటువంటి సంఘటనే జరిగినది. ఎంతో పట్టుదలతో కట్టిన సేవను వేరేవారు ఆక్రమించుకున్నారు. ఈ విషయములో ఎంతో వేదన పడినారు. అయితే ఇప్పుడు అర్థము అయినది ఏమిటంటే "దేవుని చిత్తములో చిలకలూరిపేటలో అభివృద్ధిని ఇవ్వాలని అనుకొన్నప్పుడు అక్కడికి నడిపిస్తాడు కదా" అని తాను

పొందిన మేలులను బట్టి దేవునిని స్తుతించుచున్నారు.

అయితే చీరాల, స్టువర్టుపురంలను విడిచి నూజివీడు పట్టణమునకు వెళ్ళినాడు. అక్కడ ఎంతో ఉజ్జీవము ప్రారంభమైనది. దినదినము ప్రార్థన కూడికలను జరిపేవారు. ఆత్మలు అధికముగా రక్షింపబడుచూ ఉండేవి. ఇది కొంతమంది సువార్త సేవకులకు ఆటంకము కలిగినది. అప్పటికి జాన్‌దేవిడ్ అయ్యగారికి ఇంకా వివాహము కూడా కాలేదు. దానిని అడ్డం పెట్టుకొని క్రీస్తును గూర్చి చెప్పకుండా జాన్‌దేవిడ్ గారిని గూర్చి చెడ్డప్రచారం ప్రారంభించినారు. ఈ చెడ్డ ప్రచారము నేటి సంఘములలో దేవునికి ఇష్టములేని కార్యము నిర్గమ 23:1లో “లేనివార్తను పుట్టించకూడదు” అని దేవుడు ఖండితముగా చెప్పుచున్నా గానీ నామకార్థ క్రైస్తవులకు ఇది ఒక అలవాటు అయిపోయినది.

ఆ దినములలో చెడ్డప్రచారం చేసి జాన్‌దేవిడ్ అయ్యగారి మనస్సును ఎంతో బాధించినారు. యెషయా 61:7లో మీ యవమానములకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు అని ఉన్నది. అదేవిధముగా యేసు కూడా మత్తయి 5:11లో “నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి, హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు” అని చెప్పుచున్నారు. అన్నింటినీ క్రీస్తు కొరకు విడిచి వచ్చినా ప్రోత్సహించువారు ఒక్కరు కూడా లేని పరిస్థితి. ఈవిధముగా నూజివీడులో జరుగుచుండగా అక్కడ పాల్‌రెడ్డి అనే దైవసేవకునితో మొట్టమొదట చిలకలూరిపేట పట్టణం రావడం జరిగినది.

**చిలకలూరిపేట పట్టణమునకు రాక :**

నూజివీడు నుండి పాల్‌రెడ్డి గారితో కలసి మొట్టమొదటి సారిగా చిలకలూరిపేట వచ్చినారు. అయితే ఆ తరువాత తిరిగి వెళ్ళినారు. చీరాలలో ఒకసారి మీటింగ్స్ జరుగుతున్నప్పుడు చిలకలూరిపేటలో ఉన్న డాక్టర్ సత్యవేదమ్మ తల్లిగారైన శ్రీమతి యదార్థమ్మగారు ఆ మీటింగ్స్‌కు వచ్చినారు. జాన్‌దేవిడ్‌గారి యొక్క సేవను చూచి అయ్యగారితో బాబూ! చిలకలూరిపేట ఎప్పుడైనా వచ్చినచో తప్పకుండా మా ఇంటికి రమ్మని మొదటి ఆహ్వానము ఇచ్చినారు. జాన్‌దేవిడ్ అయ్యగారికి ఇంకా వివాహము కాని దినములలో “అప్పటికే గొప్పసేవకులుగా పేరు పొందిన బొల్లెద్దు జాన్‌అయ్యగారు, అగ్రిప్పగారు ఇంకా పెద్దలు జాన్‌దేవిడ్ అయ్యగారిని ఎంతగానో సేవలో ప్రోత్సహించినారు. వారి సహవాసములో ప్రతి విషయము ఆలోచిస్తూ ముందుకు సాగేవారు అయితే కొంతకాలమైన తరువాత చీరాల, స్టువర్టుపురం, నూజివీడులలో తాను కష్టపడి కట్టిన సేవను వేరే సేవకులు ఆక్రమించుకోవాలని ఆలోచనలతో ఉన్నారని అయ్యగారికి తెలిసి అసహ్యించుకొని చిలకలూరిపేట వచ్చినారు.

అయితే చిలకలూరిపేటలో ఎక్కడ ఉండాలి? ఉండడానికి స్థలములేక ఎన్నో ఇబ్బందులు పడినారు. కొన్నిసార్లు కాలువ గట్టులపై పండుకొనేవారు. ఇది ఎంతో బాధాకరమైన విషయం. అయితే ఈ విధముగా గడుపుచూ ఉండగా చిలకలూరిపేటలో బొగ్గరపు బాపనయ్యగారు తన ఇంటి ఎదుట పూరిపాక ఒకటి ఉన్నది. అందులో పిల్లలకు ట్యూషన్స్ (ప్రైవేటు) చెప్పుచూ ఉండేవారు. రాత్రులలో అది ఖాళీగా ఉండేది. ఈ విషయమును గమనించిన జాన్‌దేవిడ్ అయ్యగారు వెళ్ళి బొగ్గరపు బాపనయ్యగారిని అడిగినారు. అయితే ఆయనగారు ఆ పూరిపాకలో రాత్రులు ఉండడానికి ఒప్పుకొనలేదు. అయినా నిరాశపడకుండా బొగ్గరపు గారితో సరే నేను మీ ఇంటికి వచ్చినాను కదా! ప్రార్థించి వెళ్ళిపోతాను. అని చెప్పి బొగ్గరపు బాపనయ్యగారి కొరకు ప్రార్థించినారు.

జాన్‌దేవిడ్ అయ్యగారు ప్రార్థించి తిరిగి వెళ్ళుచుండగా బాపనయ్య గారు ఆపి సరే! ఆ పూరిపాకలో ఉండు అని చెప్పినాడు. ఇక అక్కడినుండి చిలకలూరిపేటలో సువార్త ప్రారంభించినారు. బూరపట్టుకొని వీధి వీధులలో సువార్తను ప్రకటించేవారు. ఎండ చలి అన్నింటిని తట్టుకొని సేవను ప్రారంభించినారు. కొంతకాలమైన తరువాత బొగ్గరపు బాపనయ్యగారికి డాక్టర్ సత్యవేదమ్మ గారి కుటుంబము పరిచయం కలిగివున్నది. ఈ పరిచయం ద్వారా మరియు గతములో డాక్టర్ సత్యవేదమ్మ గారి తల్లిగారు చీరాలలో ఇచ్చిన ఆహ్వానము కలిసి అక్కడ ఉన్న హాస్పిటల్‌లో వాక్య పరిచర్యచేయుట ప్రారంభించినారు. దేవుడు జాన్‌దేవిడ్ అయ్యగారి ద్వారా చేయతలంచిన కార్యములలో ఇది ఒక గొప్ప మలుపు.

## 11 వ పేజి తరువాయిభాగం

గంటలకు ఆహ్వానించువారు – గద్దల బేబిస్టార్ అని ఉన్నది. అలానే ఆ కార్డు మీద శాంతకుమారి ఫోటో చూస్తూ ఉండిపోయాను. ఆమె సాక్ష్యము నేను వ్రాసుకోలేదని విచారించాను. ఆమెకు నేను పంపిస్తున్న హన్నాకృప నాకు తిరిగి వస్తే ఆమె మరణము తెలిసియుండేది. ఇప్పటికి సంవత్సరము క్రితము జరిగిన సంఘటన నాకిప్పుడు ఆమె జన్మదినాన తెలిసింది.

జనవరి 22 ఉదయం పాసింజరులో కరవది బయలుదేరాను. ఒంగోలుకు ప్రక్క స్టేషనే. ట్రైన్ దిగి స్టేషన్ దగ్గరలోనే ఉన్న శాంతకుమారి ఇంటివైపు చూశాను. స్టేషన్ ప్రక్కనే వారి ఇల్లు . బ్రహ్మాండమైన పందిళ్ళు వేయబడి ఉన్నాయి. దాదాపు వెయ్యిమంది కూర్చోవడానికి వీలుంది.

ఇప్పటికి దాదాపు 60 సంవత్సరాల క్రితం పరిచయమున్న శ్యామలక్క సత్యకుమారి వాళ్ళు ఇప్పుడు ఆ జనంలో ఎక్కడ ఉన్నారో– ఒకవేళ వారిని చూసినా గుర్తుపట్టగలనా? ఏదో చిన్న జ్ఞాపకార్థ కూడిక వెళ్ళి ప్రార్థన చేసి వద్దాము అనుకొని వచ్చాను. ఇక్కడ ఇంత పెద్ద సభ ఏర్పాటయినదే అని ఆశ్చర్యపోయాను. ఇంకా జనం కూడలేదు. ఒంగోలు వెళ్ళడానికి వెంటనే ట్రైన్ లేదు. ఆ పెద్ద షామియానాల క్రింద ఓ మూలలో కుర్చీ లాక్కుని కూర్చున్నాను. ఒక్కడినే ఓ గంట కూర్చున్నాను. ఎవరో డేవిడ్‌రాజు అనే యవ్వనస్తుడు పాతిక సంవత్సరాల వయస్సు ఉండవచ్చు. నన్ను పలకరించి పదిహేను సంవత్సరాలు క్రితం ఒంగోలులో మీ హాస్టల్‌లో చదువు కున్నాను సార్ అన్నాడు.

అప్పుడు ఆ యవ్వనస్తుని ద్వారా శాంతకుమారి జీవితము ఆమె సేవా కార్యక్రమాలు ప్రస్తుతము శాంతకుమారిగారి ఆఖరి చెల్లెలు బేబిస్టార్ కూడా దేవుని సేవలోనే ఉన్నారని వారు కూడా అవివాహితగానే సేవచేస్తున్నారని విన్నాను. అయితే నేను శాంతకుమారి, బేబిస్టార్‌లను గురించి వినినంత సేపు నేను చాలా చిన్నవాడినయినట్లుగా భావనలోకి వెళ్ళాను. సమయము పదకొండున్నర అయింది. ఇప్పుడు ప్రార్థన కూడిక మొదలౌతుంది. ఈ రోజు నా తల్లిగారు మరణించిన రోజు. ఒంగోలులో ప్రార్థన కూడికకు వెళ్లాలంటే పదకొండు నలభైగంటలకు ట్రైన్‌కు వెళ్ళాలని బయలుదేరి ఒంగోలు వచ్చాను.  మరునాడు కుమారి బేబిస్టార్ ఫోన్ చేసి కరవదికి ఆహ్వానించారు. తరువాత ఆదివారం ఉదయం కరవది వెళ్ళాను. కోటయ్య మాస్టారుగారి మూడవ కుమార్తె సత్యకుమారి ఆమె కుమారుడు అక్కడే ఉన్నారు. రాజకుమారి 5వ కుమార్తె ఆమె కుమారుడు ఉన్నారు. విక్టర్‌పాల్ అక్కడ ఉన్నాడు. విక్టర్‌పాల్ యవ్వనస్తుడు. వివాహితుడు. దేవుని సేవలో ఉన్నారు. బైక్‌మీద పడమటి బజారులో ఉన్న చర్చి వద్దకు తీసుకొనివెళ్ళాడు. మరలా ఆశ్చర్యము,అంత పెద్ద చర్చి. ఈ గ్రామములో ఉంటుందని – పూర్వము కోటయ్య మాస్టరు కుటుంబం నివశించినచోట ఈ చర్చి కట్టబడింది.

వెనుకవైపున కుర్చీలో కూర్చున్నాను. నేను అరగంటలో ఒంగోలు వెళ్ళవలసివున్నది. బేబిస్టార్ నా దగ్గరలో వచ్చినపుడు ఈ సంగతి చెప్పాను. ఆమె వెయ్యిరూపాయలు కానుక ఇచ్చారు. పదిహేను నిమిషాలలో అంత పెద్ద చర్చి నిండిపోయింది. ఇంత చిన్న గ్రామములో ఇంతమంది విశ్వాసులు ఎక్కడ ఉన్నారు? వచ్చినవారు వచ్చినట్లుగా నిశ్శబ్దంగా క్రమంగా కూర్చుండి పాటలు పాడుతున్నారు.

ఇప్పటికి యాభై సంవత్సరాల క్రితం యవ్వనస్తునిగా ఈ గ్రామంలో ఈ స్థలంలో ఉన్నాను. దేవుని కృపవలన కోటయ్య మాస్టారు దంపతులకు ఏడుగురు ఆడపిల్లలే. అనాదిలోనే దేవుని ప్రణాళికలో ఆ ఆడపిల్లల ద్వారానే ఇంత ఘన కార్యములు దేవుని నామ మహిమార్థము ఆయన ప్రణాలిక ఉండినది. ఆడపిల్లల ద్వారా దీవెన – ఈ నా ముగింపు సంవత్సరాలలో ప్రభువు తన ఘనకార్యములను నాకు కనపరచినందుకు ఆయనకు కృతజ్ఞతలు. నేను రైల్వేస్టేషన్‌కు నడుస్తుంటే విక్టర్‌పాల్ వచ్చి నన్ను బైక్‌మీద స్టేషన్ వద్ద వదిలి వెళ్లాడు. ఓ వారం తర్వాత విక్టర్‌పాల్ తమ్ముడు సైమన్ బాబు ఒంగోలులోని నా ఆఫీసుకు వచ్చినపుడు నా రచనలు అన్నీ ఇచ్చాను. దేవుడు వీరి సేవకు దీవించునుగాక.

ఆదియందు దేవుడై ఉండిన వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివశించెను. ఆయన ఈ లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు కాని నశించినదానిని వెదకి రక్షించుటకు మన పాపములు పరిహరించుటకు సిలువ మరణము పొంది సమాధి చేయబడి మృత్యుంజయుడై లేచి ఆరోహణమై దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడై మనందరి కొరకు మన పక్షమున దేవునికి విజ్ఞాపన చేస్తున్నాడు.

అయితే ఆయన తిరిగి వచ్చే సమయము చాలా చేరువలో ఉన్నది. ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియల చొప్పున ప్రతి వానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది అని చెప్పాడు.

ఇప్పుడు బేతనియలో పదిమంది కన్యల విషయము తలాంతుల విషయము తన శిష్యులతో చెప్పిన తర్వాత ఆఖరిదిగా పరలోక రాజ్యమును గూర్చిన సంగతి అంటే దేవుని తీర్పు విషయం చెప్ప నారంభించాడు.

మొదట ఈ లోకమునకు వచ్చినప్పుడు పశువులు పాకలో జన్మించి, పశువులు కాపరులతో పూజించబడ్డాడు. తన రెండవ రాకడలో తన మహిమతో సమస్త దూతలతో వచ్చి ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడై ఉండి సమస్త జనములకు తీర్పు తీర్చుతాడు అని చెప్పాడు.

సమస్త జనులు ఆయన ఎదుట పోగు చేయబడినప్పుడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుచేసి తన కుడివైపున వారిని ఉంచుతాడు. అంటే మేకలు ఎక్కువగా ఉండి గొఱ్ఱెలు తక్కువగా ఉన్నవి కనుక గొఱ్ఱెలను ఏరి కుడివైపున ఉంచుకుంటాడు.

అక్కడ ఈ జనులలో వారు తమ తోటి మానవుల యెడల ఈ లోకములో జీవించి ఉన్నప్పుడు ఏ విధంగా ప్రవర్తించారో వారికి ఆయన జ్ఞాపకము చేస్తున్నాడు.

అప్పుడు రాజు 'నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా! రండి, లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని మీరు నాకు భోజనము పెట్టితిరి. దప్పిగొంటిని మీరు నాకు దాహమిచ్చితిరి. పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి. దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి. రోగినై యుంటిని నన్ను చూడ వచ్చితిరి. చెరసాలలో ఉంటిని నన్ను చూడవచ్చితిరి' అని చెప్పాడు. ఈ పనులన్ని చేసిన వారిని ప్రభువు నీతిమంతులు అన్నాడు.

'ప్రభువా! ఎప్పుడు నీవు ఆకలి గొనియుండుట చూచి ఆహారమిచ్చితిమి? నీవు దప్పికగొని యుండుట చూచి చేర్చుకొంటిమి? దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుట యైనను చెరసాలలో ఉండుటయైనను చూచి నీ యొద్దకు వచ్చితిమి?' అని అడిగెదరు.

వీరు యేసు మాట్లాడేటప్పుడు చాలా ఆలోచించారు. వారు భూమి మీద నివశించినపుడు వారు యేసును ఏ స్థితిలోను చూడలేదు. అయితే ప్రభువు వారితో మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను అన్నాడు. అప్పుడు ఆయన వారికి చూపించిన అల్పులు వారి మధ్యనే వారు చూశారు.

శిష్యులు వింటున్నారు. ప్రతిరోజు ఈ మిక్కిలి అల్పులు వారి మధ్యనే వారు చూస్తున్నారు. అయితే వారికి వీరు ఇవి చేశారా? ఎవరి హృదయాలు వారికి జవాబిస్తాయి.

మనం ఎన్నో ప్రసంగాలు చేస్తాము. ఎన్నో అద్భుతాలు చేశాము. ఎన్నో ఘనకార్యాలు చేశాము అనేది అసలు పరిగణలోకి రాలేదు. ఒకవేళ ఎవరైనా అల్పులకు సహాయం చేసినా అది దేవునిపరముగా దేవుని ప్రేమతో దేవుని ప్రేమ హృదయంలో ఉండుట వలన చేశామా? లేక మన గొప్పకోసం చేశామా? అనేది తండ్రికి తెలుసు.

అందుకనే పౌలుగారు కొరింథీయులకు వ్రాసిన మొదటి ఉత్తరం పదమూడవ అధ్యాయమంతా ఈ ప్రేమ – దేవుని ప్రేమను గురించి చెప్పాడు.



Rev.G .Moses Choudary

# MARANATHA VEDA PATASALA

**(A Ministry of Maranatha Visvasa Samajam)**

**Committed to prepare the youth for God and Country**




**Faculty Names from Right to Left:**
P. Suvarna Raju MBA; M.Div., Y. V. Srinivasa Rao B.Tech; M.Div., S.Padma M.A (USA), **S. Silas Prakash** M.Com, M.Div (USA), U.Prabhu Kumar B.Th; M.A, P. Prasanna Kumar B.A,M.Div, N.Varaun Deepak M.A; M.Div., K. Living Stone B.Th, (M.Div).

This institution has equipped hundreds of God-called, committed young men and women with sound doctrine over a period of three decades. We offer a balanced curriculum tailored with Biblical, Historical, and Practical subjects. We cultivate spiritual gifts and leadership skills among the students for the future ministry. Our anointed hard working faculty is determined in training the students to reach the culturally diverse people-groups. Seasoned Ministers from abroad will lecture periodically. We give exposure on music and computer along with regular studies. This school is a place for the youth, who are called and committed to the mission with a vision. A certificate will be awarded after the successful completion of prescribed program.

**Courses Offered :**
1. **Bachelor of Theology** (B.Th) మూడు సంవత్సరములు (తెలుగు మీడియం)
2. **Diploma in Biblical Studies** (D.B.S.) రెండు సంవత్సరములు (తెలుగు మీడియం)
3. **Certificate in Theology** (C.Th) **1 Year (English Medium)**




**For Further Information**

We provide Separate Accommodation for Couples & Girls

Last date for submitting application is **June 15th.** The College begins in **the first week of July.**

Our 40 days **SUMMER COURSE** starts on 15th April and ends on May 25, 2013


**Rev. Siripurapu Silas Prakash,**
M.Com., M.Div., (USA)
Director, Maranatha Veda Patasala
F.No: MIG- 31, D.No: 50-43-9,
P& T Colony, Seethamma Dhara,
Visakhapatnam-530 013
Phones: 9949590555, 9848124651

# North East West South వార్తలు

## సిరియాలో ఇద్దరు ఆర్చ్ బిషప్‌ల కిడ్నాప్

**ఏప్రియల్ 22, సిరియా :** సిరియా దేశములోని ఉత్తర ప్రాంత సరిహద్దులలో ఇద్దరు ఆర్చ్ బిషప్‌లను సోమవారం 22వ తేదిన కిడ్నాప్ చేసినట్లు తెలియవచ్చింది.

వివరాలు పరిశీలిస్తె సిరియా ఉత్తర ప్రాంత సరిహద్దు పట్టణంలో సిరియన్ ఆర్థోడాక్స్ ఆర్చ్ బిషప్ యోహన్నా ఇబ్రహీం , గ్రీస్ ఆర్ధోడాక్స్ ఆర్చ్ బిషప్  పాల్ యాజిగిలు ప్రయాణం చేస్తున్న కారుతో సహా దుండగులు అపహరించారు. కారు డ్రైవర్‌ను చంపి కారును మారుమూల ప్రాంతంలో వదలి బిషప్‌లను వేరే ప్రాంతానికి తరలించినట్లు తెలియవచ్చింది. ఈ ఇద్దరు ఆర్చ్ బిషప్‌లు సిరియా ప్రాంతంలోని అలెప్పోకు చెందినవారు.

సిరియా తిరుగుబాటు దారులు ఈ పని చేశారని ప్రభుత్వ వర్గాలు చేప్తుంటె....ప్రభుత్వమే ఈ పని చేసి తమమీద నింద మోపుతుందని తిరుగుబాటు దారులు ఎదురుదాడి చేశారు.

సిరియాలో మొదలైన అంతర్యుద్ధంలో అల్పసంఖ్యాక క్రైస్తవుల జోలికి ఇప్పటివరకు తీవ్రవాదులు వెళ్ళలేదు. క్రైస్తవులు సిరియా విడిచివెళ్ళవద్దని ప్రభుత్వానికి మద్దతుగా నిలవమని బిషప్ యోహన్నా క్రైస్తవులకు పిలుపునిచ్చారు. అయినా సిరియాదేశంలోని అభద్రతా భావానికి లోనైన అనేకమంది ఇప్పటికే దేశం వదలి వెళ్ళిపోయారు.

అయితె ఈ బిషప్‌లు ఉత్తర శివారు ప్రాంతంలోని క్షతగాత్రుల సహాయక చర్యలలో ఉన్నప్పుడు దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలియవచ్చింది.

## ఇస్కాన్ టెంపుల్‌లో లైంగిక వేధింపులు

**ఏప్రియల్ 22, లక్నో :** అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా దేశ విదేశాలలోని అనేకులను ఆకర్షిస్తున్న ఇస్కాన్ టెంపుల్‌లోని చీకటికోణాలు ఒక్కొక్కటి వెలుగుచూస్తున్నాయి.

మధురలోని ఇస్కాన్ టెంపుల్‌లో ఉండె ఓ స్వచ్ఛంద సేవకురాలు తనపై ఇద్దరు టెంపుల్ నిర్వాహకులు , ఒక సెక్యూరిటి గార్డ్ లైంగిక దాడులకు పాల్పడినట్లు బృందావనం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

మధుర సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ప్రదీప్ యాదవ్ కథనం ప్రకారం భాదితురాలికి , టెంపుల్ కార్యవర్గానికి కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొనివుందని, ఆమెను టెంపుల్ ప్రవేశానికి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిందని ....అయితె ఆమెకు అనుకూలంగా కోర్టు తీర్పు వెలువడటంతో ఆమెకు ప్రవేశం లభించిందని ఆయన తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో ఆమె టెంపుల్ నిర్వాహకులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అయితె ప్రస్తుతం ఈ టెంపుల్ వేధింపుల విషయం తాము పరిశోధించి , నిజనిర్ధారణ చేసుకొని చర్యలు చేపడతామని ఆయిన ఓ ప్రకటనలో తెలిపారు. దీని విషయమై టిఒఐ ఆయనను ఫోనులో సంప్రదించగా ఈ వివరాలు తెలియజేశారు.